ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

30.5.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 339 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Karimnagar Circulated to : Telangana

**రిపోర్టర్లు కావలెను**

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## ఉత్తమ చిత్రం కల్కి

ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్

ఉత్తమ నటిగా నివేదా థామస్

ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్

గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రకటన

వివరాలు సినిమా పేజీలో




# పాక్‌తో యుద్ధం ఎందుకు ఆపారు?

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి ఎందుకు తలొగ్గారు

- యుద్ధం ఆపితే అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు
- గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు
- ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు
- జైహింద్ ర్యాలీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**మేడ్చల్, మే 29 :** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు

మిగతా 2 లో



## మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే

- ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కోర్టు
- మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

02

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి



02

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలు చేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్
- జోనల్ సైబర్ సెల్స్‌ను ప్రారంభం

03




## చిక్కడు.. దొరకడు.. హిడ్మా!

- దండకారణ్యంలో మరోసారి 'సంచలనం'!
- ఒడిశా పోలీసులకు చిక్కిన మావోయిస్టు హిడ్మా! అంటూ ప్రచారం
- పట్టుబడింది 'కుంజుమ్ హిడ్మా' ఏరియా కమిటీ సభ్యులు

06





కేసీఆర్ కుటుంబంలో రాజకీయ తుఫాన్

# బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే కుట్రలు

నాపై లేనిపోని కథనాలు.. పెయిడ్ ఆర్టికల్స్


- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కేసీఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కావాలనే నిజామాబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే.. నేనసలే మంచిదాన్ని కాదు
- కేటీఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన కవిత

వివరాలు 3వ పేజీలో

## సిరిసిల్లలో కోవిడ్ కలకలం

02

క్వారంటైన్‌లో ఒక కుటుంబం



# 2న అసైన్డ్ భూములకు పట్టాలు



**ఖమ్మం, మే 29 :** జూన్ 2న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొర పాట్లు జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించా లని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవు లు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారు లు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదు ను చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదు... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

# గద్దర్ అవార్డు గౌరవంగా భావిస్తున్నా: అల్లు అర్జున్



**హైదరాబాద్, మే 29 :** తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడు(పుష్ప-2) అవార్డు దక్కింది. దీనిపై తాజాగా అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా స్పందించారు. తనకు ఈ అవార్డును ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపాడు. పుష్ప-2 సినిమాకు గాను తొలిసారి బెస్ట్ యాక్టర్ అవార్డు తీసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ గౌరవాన్ని నాకు కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఉత్తమ నటుడిగా అవార్డు పొందిన ఘనత అంతా మా డైరెక్టర్ సుకుమార్, ప్రొడ్యూసర్లు, మా మూవీ టీమ్ కే దక్కుతుంది. ఈ అవార్డు నా ఫ్యాన్స్ కు అంకితం చేస్తున్నాను. అభిమానులు చూపించే అవాజ్యమైన ప్రేమ, మద్దతు నాలో స్ఫూర్తిని నింపుతూనే ఉంటాయి' అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో పుష్ప మొదటి పార్టుకు జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే.

# 3 రోజుల్లో ఇండియాకు రావాల్సిందే

**న్యూఢిల్లీ, మే 29:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీవల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీసులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటుంది.

# సిరిసిల్లలో కోవిడ్ కలకలం

## క్వారంటైన్‌లో ఒక కుటుంబం

**రాజన్న సిరిసిల్ల, మే 29:** సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో కోవిడ్ కేసుల కలకలం పలువురిని ఆందోళన గురిచేస్తుంది. గ్రామానికి చెందిన ఒక కుటుంబంలో గత కొన్ని రోజులుగా జ్వరం, నాలుక రుచి,ముక్కు వాసన కోల్పోవడంతో సిరిసిల్ల జిల్లా ప్రధాన వైద్యశాలలో కోవిడ్ పరీక్షల కోసం వెళ్లారు. అక్కడ పరీక్షలు నిర్వహించడం లేదని ఆసుపత్రి బాధ్యులు చెప్పడంతో సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కోవిడ్ పరీక్షలు చేయించుకున్నారు. పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో కుటుంబీకులు అప్రమత్తమయ్యారు. ఈ సంఘటనపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఆఫీజాను వివరణ కోరగా రాపిడ్ టెస్టుల్లో పాజిటివ్‌గా వచ్చిందని కోవిడ్ నిర్ధారణ కోసం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించామని ప్రస్తుతం ఆ కుటుంబాన్ని క్వారంటైన్‌లో ఉంచామని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు.

# వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

- రాష్ట్రంలో నిర్మమత ప్రభుత్వం నడుస్తోంది
- ఇటీవలి అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ
- ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా
- ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు
- బెంగాల్ ర్యాలీలో విరుకుపడ్డ మోడీ



**కోల్‌కతా, మే 29:** ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉ ందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జికి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘ- ర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ- ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదని మోదీ దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరపున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రయిక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు.

# పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు?

మొదటి పేజీ తరువాయి



తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలను కున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జైహింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ


- ప్రజల్లోకి సంక్షేమ కార్యక్రమాలు
- ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు
- ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు
- అధికారుల సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం, మే 29:** అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌ సింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు- గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# బ్రహ్మోస్‌తో దెబ్బతిన్నాం

## ఎయిర్‌బేస్‌లు ధ్వంసం అయింది నిజమే

## మరోమారు అంగీకరించిన పాక్ ప్రధాని



**న్యూఢిల్లీ, మే 29 :** భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధంలో ఇండియన్ ఆర్మీ ధైర్య సాహసాలు, తిరుగులేని వ్యూహాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇండియన్ ఆర్మీ మిస్సైల్స్ దాడులపై తాజాగా, పాకిస్తాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమను ఊహించని దెబ్బ కొట్టిందని అన్నారు. మే 10వ తేదీన తమ ఆర్మీ భారత్‌పై దాడి చేయడానికి అంతా సిద్ధం చేసుకుందని, ఈలోపే భారత్ బ్రహ్మోస్ మిస్సైల్స్‌తో దాడి చేసిందని తెలిపారు. కీలక మిలటరీ బేస్‌లతో పాటు ఎయిర్‌పోర్టుపై దాడి చేసిందన్నారు. పాకిస్తాన్ మిత్ర దేశం అజర్‌బైజాన్‌లో పర్యటిస్తున్న షహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అజర్‌బైజాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ.. ' మే 10వ తేదీ ఇండియాపై దాడులు చేయడానికి ప్లాన్ చేశాం. పాకిస్తాన్ ఆర్మీ దాడులు చేయడానికి అంతా సిద్ధం చేసుకుంది. ప్రార్థనలు పూర్తయిన తర్వాత .. తెల్లవారుజామున 4.30 గంటలకు దాడి చేద్దామని అనుకున్నాం. పాకిస్తాన్ దాడి చేయడానికి ముందే ఇండియా దాడులు మొదలెట్టింది. పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో లాంగ్ రేంజ్ సూపర్ సోనిక్ బ్రహ్మోస్ క్రూయిజ్ మిస్సైల్స్‌తో దాడులు చేసింది. రావల్‌పిండిలోని ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేసిందని అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
శుక్రవారం
30 మే 2025


# బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే కుట్రలు

- నాపై లేనిపోని కథనాలు.. పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కేసీఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కావాలనే నిజామాబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే.. నేనసలే మంచిదాన్ని కాదు
- కేటీఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన కవిత



**హైదరాబాద్, మే 29:** కేసీఆర్ కుటుంబ రాజకీయం ముదిరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ.. అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కేసీఆర్ నాయకత్వాన్ని కేటీఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కేసీఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ.. బీజేపీకి గొడుగు కిందకు చేరుస్తున్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కేటీఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం, బీజేపీపై ప్రతాపం చూపించాలంటూ సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమపై కుట్రలు జరుగుతున్నాయని, తనను బీఆర్ఎస్ నుంచి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నాకు ఒక్క నాయకుడు మాత్రమే ఉన్నాడు..ఆయన కేసీఆర్. కొత్త పార్టీలు ఎందుకు.. ఉన్న బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా అని స్పష్టం చేశారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చుమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా అంగన్‌వాడీలు

**సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క**



**భద్రాద్రి కొత్తగూడెం,మే 29:** తొలి బడి అమ్మ ఒడి అయితే... మలి బడి అంగన్‌వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు,సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా మంత్రి పాత కొత్తగూడెం నుంచి పెనుబల్లి రోడ్డు వద్ద 6.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృధా చేయకుండా అంగన్‌వాడీ కేంద్రాలు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటు-గా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణులు కింద కూర్చోకుండా అన్ని కేంద్రాల్లో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పథకం కింద మంజూరైన రూ.74.64 లక్షల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎసే వారు ఏర్పాటు- చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి వేస్ట్ నుంచి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు.

# ప్యాకేజీ లభిస్తే బీజేపీలో విలీనం ఖాయం

- ఇలాంటి రాజకీయాలతోనే బీజేపీ నష్టపోతోంది
- లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది
- కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్



**హైదరాబాద్, మే 29:** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే.. కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కై-పోతారు, అందుకోసమే బీజేపీకి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయినది, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చెబితే వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నాని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడి నుంచి నిలబడాలి అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో తమ పార్టీ నేతలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. దీని వల్ల బీజేపీ చాలా నష్టపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఈ విషయం తెలుసని.. అయినా ఎవరూ బయటపడరన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తే సస్పెండ్ చేస్తారనే భయంతో కార్యకర్తలు, అధికారులు నోరు మూసుకుని కూర్చున్నారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ లేఖను విడుదల చేశారు. అయితే సొంత పార్టీపై విమర్శలు చేయడం రాజాసింగ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా బీజేపీపై పలు విమర్శలు చేశారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పూర్తి స్థాయిలో అధికారపార్టీకి తొత్తులుగా మారేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో చేతులు కలుపుతూ వారికి వంత పాడటం అనేది బీజేపీ రాష్ట్ర నాయకుల్లో కొంతమందికి అలావాటు అయ్యిందని, పాత స్క్రాబ్‌ను తీసివేస్తే తప్ప పరిష్కారం లభించదంటూ గతంలో కూడా రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

# అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

**ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు**
**నేరాలు చేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు**
**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి**

**హైదరాబాద్, మే 29:** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజీరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్‌లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్‌లో జోనల్ సైబర్ సెల్స్‌ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించుకుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజీరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. బంగ్లాదేశ్ కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ ప్రక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.



ఫతేనగర్ బ్రిడ్జి కూలి ఇద్దరికి కాళ్లు విరుగగా, బ్రిడ్జిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలిస్తున్న ఈటల రాజేందర్

# నీచ రాజకీయాల చేసే అలవాటు బీజేపీకి లేదు

- పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పదినెలల్లో రేవంత్ ముంచాడు
- బీఆర్ఎస్ విలీనంపైతనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్దంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి

**హైదరాబాద్, మే 29:** నీచ రాజకీయాలు చేసే అలవాటు బీజేపీకి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో బీజేపీ అధికారంలో ఉంటే బాగుందని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే బీజేపీ అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. బీజేపీలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

# జూరాలకు అప్పుడే వరదపోటు

**భారీగా వరదనీటి రాకతో 12 గేట్లు ఎత్తివేత**

**గద్వాల,మే29:** కర్నాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయానికి భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఇప్పటివరకు 12 గేట్లు ఎత్తి దాదాపు 82వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. మరోవైపు, కర్ణాటక, మహరాష్ట్రలలో కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టులో గురువారంఉదయానికి 6,900 క్యూసెక్కుల వరకు ఉన్న వరద నీరు.. మధ్యాహ్నానికి 80వేల క్యూసెక్కులకు పెరిగింది. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ 9.657 టీఎంసీలు. అయితే, మధ్యాహ్నం 3గంటల సమయానికి జలాశయంలో నీటినిల్వ 7.682 టీ-ఎంసీలకు చేరింది. సాయంత్రం అరు గంటలకు వరద 66వేల క్యూసెక్కులకు వరద పెరగటంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.గత 18ఏళ్ల కాలంలో మే నెలలో జూరాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారని పరీవాహక గ్రామాల ప్రజలు చెబుతున్నారు.మహారాష్ట్రలోని ఉజని డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా జలాశయంలోకి వరద పోటెత్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. గురువారం రాత్రి వరకు జూరాలకు వచ్చే వరద లక్ష క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు.



## సంపాదకీయం



# కులమతాలే రాజకీయ ఎజెండా

దశంలో కుల రాజకీయాలు మళ్లీ ఊపందుకున్నాయి. కులాల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నది మాత్రరం..అగ్రకులాల వారే. ఇతర కులాల వారికి ఓ బొక్కేసి...వారిపేరు చెప్పి అధికారం చెలాయిస్తున్నారు. అంతే తప్ప వారికి రాజ్యాధికారం మాత్రం అప్పగించడం లేదు. ఎస్సీ,ఎస్టీలకు అధికారం చెలాయించే పదవులు లేనేలేవు. రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ఉన్నా... ఆ పదవి ఓ ఉత్సవ విగ్రహం లాంటిదే. పార్టీ అధ్యక్ష పదవులు మొదలు సిఎంలు, ప్రధానులు, ఇలా అంతా అగ్రకులాల పెత్తనమే నడుస్తోంది. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను కేవలం ఓటు బ్యాంక్ చేసుకుని రాజకీయాలు చేస్తూ..అధికార పెత్తనం చెలాయిస్తూ దేశాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టకుండా అడ్డుకుంటున్నారు. కులాల కుంపట్లు రగిల్చి సాధించేదేమీ లేదు. అవతల అన్ని దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం మాత్రం కులాలు, వర్గాలు అంటూ కొట్టుకు చస్తున్నాం. దీనికితోడు సిద్ధాంత నిబద్ధత లేని రాజకీయాలు సాగుతున్నాయి. విద్వేషాలు, విభేదాలతో రాజకీయాల్లో నెగ్గుకు కావడం కుదరదు. దేశంలో అనేక తప్పిదాలకు కారణమైన కాంగ్రెస్ ఇప్పుడు ఎదుటి పార్టీని విమర్శిస్తూ అధికరాం కోసం అర్రులు చాస్తోంది. ఇకపోతే అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ పదేళ్ల కాలంలో చేసినన్ని తప్పులు లెక్కించడానికి సమయం సరిపోదు. పదేళ్లలో దేశాన్ని వెనక్కి నెట్టిన ఘనులు వీరు. ఆపరేషన్ సిందూర్‌ను విమర్శించడం దారుణం కాక మరోటి కాదు. గతంలో సర్జికల్ స్ట్రయిక్స్‌ను సైతం విమర్శించారు. ఇవన్నీ ప్రజలు ఇంకా మరచిపోలేదు. వీటిని విస్మరించి బిజెపి చేస్తున్న పాలనపై విమర్శలు చేయడం ద్వారా తమ తప్పులను కప్పిపుచ్చు కోవడం కుదరదు. దమ్మంటే తాము చేసి తప్పులను, తప్పుడు నిర్ణయాలపై చర్చకు రావాలి. ఇకపోతే ఎంతసేపు విభజించు పాలించు అన్న రీతిలో కులమతాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావడం కూడా కుదరకపోవచ్చు. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీకరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. దేశ విభజన జరిగింది. ఇంకా ఆ పీడకల నుంచి మనం బయటపడలేదు. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తి చూపాల్సిందే. ప్రజా సంక్షేమానికి పోరాడాల్సిందే. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని మంచి పాలన అందించేందుకు అసవరమైన సూచనలు ఇవ్వాల్సిందే. కానీ ఇంకా దేశంలో సగం జనాభాగా అవుతున్న వారిని కూడా మైనార్టీలుగా చూపుతూ.. ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతి లో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం వారి దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యలపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో హిందువులను కించపరిచే రాజకీయాలు చేయడం మానాలి. ఎంతసేపు ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని కాంగ్రెస్, వామపక్ష నేతలు చేస్తున్న విమర్శలు హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదు. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని భూతద్దంలో చూపించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండించడంలో నాలుకలు మడతపడే స్తున్నారు. ఇందుకు మొన్నటి పహల్గామ్ దాడి తరవాత ముస్లిం టెర్రరిజాన్ని గట్టిగా కడిగి పారేయడంలో రాజకీయ పార్టీలు వెనకంజ వేశాయి. అందుకే ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోందని.. అంటున్న వారు ఇస్లామిక్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడి వాదాలే కారణం. ప్రపంచం అంతా మారుతోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచి వేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. ప్రస్తావించరు. చైనా తీరును ఎండగట్టరు. కానీ భారతదేశంలో కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నా..వీరు ఆజ్యం పోస్తుంటారు. ఈ ప్రయత్నాల నుంచి వారు బయటప పడాలి. విపక్షాలు కూడా ప్రజల ఎజెండాతో ముందుకు సాగాలి. అప్పుడే ప్రజలు కూడా ఆదరిస్తారు. కులమతాలను పక్కన పెట్టి పేదల ఆర్థిక అభివృద్ధికి ముందుకు సాగాలి. పేదలు లక్ష్యంగా ప్రణాళికలు ఉండాలి. అప్పుడే దేశం బాగుడపుతుంది.

# పాక్ గూఢచర్యలో ప్రభుత్వ ఉద్యోగి

### జైసల్మేర్‌లో షకుర్ ఖాన్ అరెస్ట్

### సంబంధాలపై పోలీసులు ఆరా



**జయపుర, మే 29:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిన రాజస్థాన్‌కు చెందిన ప్రభుత్వోద్యోగి షకుర్ ఖాన్‌ను బుధవారం రాత్రి జైసల్మేర్‌లో నిఘా అధికారుల బృందం అరెస్ట్ చేసింది. షకుర్ ఖాన్‌పై గత కొన్ని వారాలుగా దర్యాప్తు బృందాలు నిఘా పెట్టాయి. పాక్ దౌత్య కార్యాలయంతో సంబంధాలు ఉన్నట్లు- అనుమానిస్తున్నారు. ఉన్నత స్థాయి సమాచారం మేరకు షకుర్ ఖాన్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సుధీర్ చౌదరి తెలిపారు. ఇక షకుర్ ఖాన్ ఫోన్‌లో పలువురి పాకిస్థానీయుల నంబర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి గురించి సరైన సమాధానం ఇవ్వలేనట్లుగా తెలుస్తోంది. అతను పాకిస్థాన్‌కు ఏడు సార్లు వెళ్లినట్లుగా గుర్తించారు. అయితే మొబైల్స్‌లో కొన్ని ఫైల్స్ డిలీట్ అయినట్లుగా కనిపెట్టారు. అలాగే బ్యాంక్ ఖాతాలపై కూడా దృష్టి పెట్టారు. ఇటీవలే ఒక ఖాతా క్లోజ్ అయింది. దానిపై కూడా ఆరా తీస్తున్నారు. షకుర్ ఖాన్ తరచుగా మొహమ్మద్ తండ్రి ఘాజీ ఫకీర్‌ను కలిసేవాడని స్థానికులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో షకుర్ ఖాన్, మొహమ్మద్, ఘాజీ ఫకీర్ ఫొటోలు ప్రత్యక్షమయ్యాయి. ఇక 2021లో ఘాజీ ఫకీర్ మరణించారు. మే 7న ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాకిస్థాన్ సరిహద్దులో జైసల్మేర్‌పై అధికారులు నిఘా పెట్టినట్లుగా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ చౌదరి తెలిపారు. సరిహద్దులో అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులను ప్రశ్నించడానికి అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం అదుపులోకి తీసుకున్న ఏడో వ్యక్తి షకుర్ ఖాన్ అని వెల్లడించారు.

# ప్రతికూల వాతావరణం

### ప్రధాని సిక్కిం పర్యటన రద్దు



**న్యూఢిల్లీ, మే 29:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం పర్యటన రద్దయింది. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన సిక్కిం పర్యటన రద్దు అయింది. అయితే సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తన సందేశం వినిపించారు. రూ.750 కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. కాగా గురువారం నుంచి మూడు రోజుల పాటు ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. 6 బహిరంగ సభలతో పాటు రోడ్ షోలు నిర్వహించనున్నారు. సిక్కిం, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో ప్రధాని పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై తన సభల్లో ప్రధాని మోదీ ఫోకస్ చేయనున్నారు. ఈ క్రమంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో గురువారం మోదీ సిక్కిం పర్యటన రద్దయింది. తర్వాత ఆయన రాష్ట్రాల పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఢిల్లీకి చేరిన మాదిగ సామాజిక ఎమ్మెల్యేలు

### మంత్రివర్గంలో చోటు కోసం డిమాండ్

**న్యూఢిల్లీ, మే 29 :** తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకిచేరింది. కేబినెట్‌లో తమకు అవకాశం ఇవ్వాలని మాదిగ సామాజికవర్గం ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామెల్, కవ్వంపల్లి సత్యనారాయణ, లక్ష్మీకాంతారావు ఢిల్లీకి వెళ్లారు. వీరు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వీరు కలువనున్నారు. మంత్రివర్గ విస్తరణలో తమ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే, కేసీ వేణుగోపాల్‌ను ఈ నలుగురు ఎమ్మెల్యేలు కోరనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌కు తెలిపే ఢిల్లీ వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్‌లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు. తమ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలన్నారు. మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్‌కు అండగా ఉందని తెలిపారు. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల తమకు అభ్యంతరం లేదని చెప్పారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీ వచ్చామన్నారు. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి కచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. మొదటి కేబినెట్ ఏర్పాటు-లోనే తమకు అవకాశం దక్కుతుందని భావించామని.. ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది కాబట్టి ఇప్పుడు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మాదిగ సామాజిక వర్గంలో ఏ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చిన తమకు అభ్యంతరం లేదని నలుగురు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

# యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ అరెస్ట్

### చెన్నైలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ

**చెన్నై, మే 29 :** యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. చెన్నై విమానాశ్రయంలో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవలే సన్నీ యాదవ్ బైక్‌పై పాకిస్థాన్ వెళ్లి వచ్చాడు. పాకిస్థాన్ పర్యటన వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. పాకిస్థాన్‌లో ఎవరితోనైనా సంబంధాలు కలిగి ఉన్నాడా? ఎలాంటి గూఢచర్యం చేశాడన్న విషయాలపై ఆరా తీస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిన జ్యోతి మల్హోత్రాతో సహా పలువురిని జాతీయ దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి మల్హోత్రా.. పాకిస్థాన్ అధికారులతో చాలా క్లోజ్‌గా తిరిగింది. పాకిస్థాన్ ఐఎస్ఐతో కూడా మంచి సంబంధాలు ఉన్నట్లు-గా గుర్తించారు. ఇక జ్యోతి మల్హోత్రాకు సంబంధించిన యూట్యూబ్‌లో పాకిస్థాన్‌కు సంబంధించిన అనేక వీడియోలు ఉన్నాయి. ఆమె పాకిస్థాన్‌కు మూడు సార్లు వెళ్లి వచ్చింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్ర దాడికి ముందు కూడా జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌కు వెళ్లినట్లు-గా గుర్తించినట్లు- సమాచారం. పహల్గామ్‌కు సంబంధించిన వీడియోలను జ్యోతి మల్హోత్రా.. పాక్ అధికారులకు చేరవేసినట్లు- అనుమానించారు. ప్రస్తుతం ఆమె హర్యానా జైల్లో ఉంది. 9 రోజుల పాటు ఆమెను దర్యాప్తు అధికారులు ప్రశ్నించారు.



ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మందిని హతమార్చారు. అనంతరం భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలు నిలిపేసింది. పాక్ వీసాలను రద్దు చేసింది. అటారీ సరిహద్దును మూసేసింది. అనంతరం మే 7న భారత్.. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఘటనలో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా ధ్వంసమయ్యాయి.

# మంచి మాటలే కొండంత ఓదార్పు!




**తిరుమల, మే 29:** మాటలను ఆచితూచి వాడాలి. వినయంగా ఉండాలి. ఎదుటివారికి స్వాంతన కలిగించేలా మాట్లాడాలి. మన ప్రవర్తన ఎదుటివారిలో ధైర్యాన్ని నింపాలి. నేనున్నానని భరోసా ఇవ్వగలగాలి. భగవంతుడు కూడా ఇదే కోరుకుంటాడు. కొంతమంది అకారణంగా మాటల ఈటెలతో ఎదుటివారి మనసును గాయ పరుస్తారు. అది వారి నైజం. శారీరక గాయంలా, మానసిక గాయం బయటికి కనిపించదు గాని ఆలోచనలను అస్థిరపరుస్తుంది. అటువంటివారిని కనిపెట్టి ఉపశమనంగా చెప్పే మాటలు మనసు గాయానికి చల్లదనాన్ని ఇచ్చే లేపనమై కర్తవ్యాసక్తులను చేస్తాయి. అందరూ మానసికంగా దృఢంగా ఉండరు. మానసిక అధైర్యులు ఉంటారు. వారిని కనిపెట్టుకుని ఉండాలి. వీలైనంత వరకు వారితో గడుపుతూ మాటల ఉత్తేజకాన్ని అందిస్తుండాలి. మనసు నెమ్మదించిన మనిషికి ఆకాశమే హద్దు. అలాంటి వారే విజయం సాధిస్తారు. వ్యాకులత చెందిన వారిని దగ్గరకు చేర్చాలి. ధైర్యం కల్పించాలి. ఆకలితో ఉన్నవారికి అన్నం పెడితే ఎంత ఆనందం లభిస్తుందో అంతటి ఆనందం మంచి మాటల వల్లా కలుగుతుంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటేనే పరమాత్ముడు కూడా అనుగ్రహస్తాడు. ఆకలిగొన్నవాడికే అన్నం పెట్టాలి. కడుపు నిండిన వాడికి అన్నం పెట్టడం సరికాదు. విజయం సాధించిన వారినే ప్రజలు వెన్నంటి ఉంటారు. అతడిని అంతా తమవారుగా పొగిడేస్తారు. అలా అతడిని అంటిపెట్టుకుని ఎంతోమంది ఉంటారు. అది లోక సహజం. అపజయం పొందిన వ్యక్తికి ఆసరాగా నిలవడమే నిజానికి గొప్ప విషయం. ఆ సమయంలో వ్యక్తపరచే సంఘీభావం ఓటమి పాలైన మనిషికి వెన్నుదన్ను అవుతుంది. తనకు మానసిక ప్రశాంతత ప్రసాదించిన వ్యక్తిని ఎన్నటికీ మరవడు. జీవితమంటే కష్ట సుఖాల కలయిక.. బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వ లక్షణం. అదే జీవితాన్ని నిలబెడుతుందని గుర్తించి మసలుకోవాలి.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
30 మే 2025




# ఇంటికి వచ్చేయండి పెద్దనాన్న

## కనిపించని 'పెద్దనాన్న'కు కన్నీటి లేఖ!

- అజ్ఞాతంలో ఉన్న పెద్దనాన్నకు తమ్ముని కూతురు ఉత్తరం
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు తిప్పిరి తిరుపతి తమ్ముడి కూతురు తిప్పిరి సుమ లెటర్ సంచలనం
- ఉగ్రవాదుల కోసం 'ఆపరేషన్ సింధూర్' ఆపిండ్రు?
- నక్సలైట్ల కోసం 'ఆపరేషన్ కగార్' ఎందుకు ఆపరు?
- ఆలోచింపజేస్తున్న ఆ లేఖ

"కుళ్లూ.. కుతంత్రాలతో నిండిన సమాజాన్ని.. సమూలంగా ప్రక్షాళన చేద్దామని.. రాజకీయాల కారణంగానే నక్సలిజం అనే ఉద్యమాన్ని ఎంచుకున్న మీరు ఏం తప్పు చేశారని 'ఆపరేషన్ కగార్'.? దోపిడీలు.. దౌర్జన్యాలు చేసే దొంగలను దారిలో పెట్టినందుకా.? లేక సంతోషాలు వదిలి ఇంకేదో సాధిస్తామని వెళ్లినందుకా.? ఈమధ్య కాలంలో వరుసగా జరుగుతున్న సంఘటనలు చూస్తే ఏదో చెప్పలేని ఆందోళన కలుగుతోంది.! ఇకనైనా ఇంటికి వచ్చేయండి 'పెద్దనాన్న' అంటూ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు తిప్పిరి.తిరుపతి అలియాస్ దేవ్ జీ-కి ఆయన తమ్ముడి కూతురు తిప్పిరి.సుమ రాసిన 'కన్నీటి లేఖ' సోషల్ మీడియాలో వైరల్ గా మారి స్థానికంగా చర్చనీయాంశమైంది.! 'ఆపరేషన్ కగార్' ఇంకా కంటిన్యూ అవుతుండడంతో పెద్ద ఎత్తున మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో తిరుపతికి ఆయన కుటుంబ సభ్యురాలు రాసిన ఈ లేఖ ప్రాధాన్యత సంతరించుకుంది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### నంబాల స్థానంలోకి తిప్పిరి తిరుపతి?

తిరుపతి విద్యార్థి దశ నుండే అడవి బాట పట్టారు. విప్లవపంథాలో దశాబ్దాల కాలంగా ముందుకు సాగుతున్న తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఉన్నారు.మావోయిస్టు పార్టీ ముఖ్య నేతల్లో ఒకరైన తిప్పిరి. తిరుపతి గురించి ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఛత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ దండకారణ్యంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబల్ల కేశవరావు అలియాస్ బసవరాజ్, ఉరఫ్ బీఆర్ దాదా మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ సుప్రీం కమాండర్ ఎవరు అవుతారోనన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. అయితే ఈ సారి కూడా తెలుగు వారే ఈ బాధ్యతల్లో కొనసాగుతరన్న వాదనలు బలంగా వినిపించాయి. తెరపైకి వచ్చిన పేర్లలో తిప్పిరి. తిరుపతి పేరు కూడా ప్రముఖంగా వినిపించడంతో ఆయన గురించి తెలంగాణ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయన తమ్ముని కూతురు సుమ రాసిన లేఖ సరికొత్త చర్చకు దారితీసింది.

### ఎంతో సాధించారన్న గర్వం మాలో కలిగింది

సుమ రాసిన లేఖలో తిరుపతి ఎలా ఉన్నారోనన్న ఆందోళనతో పాటు ఆయన ఇంటికి రావాలని ఆకాంక్షించారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదువుతున్న సుమ రాసిన ఈ లేఖలో సమాజ నిర్మాణం కోసం అడవి బాట పట్టిన పెద్దనాన్న మీ కోసం ఎదురు చూస్తూ ఉన్నాం.. ఇన్ని సంవత్సరాలు పడ్డ కష్టం దేనికని అనుకుంటే మీరు ఎంతో గెలిచారు.! ఎన్నో సాధించారని అనిపిస్తోందన్నారు.! ఆపరేషన్ కగార్ ఎందుకో నాకు అర్థం కావడం లేదు... కన్నోళ్లను విడిచి కనమరుగైపోయారు... పేదోడి కష్టాలు తీరుద్దామని ఊరుని, పేరుని వదిలి వెళ్లినారు.. ఆనందాలు వదులుకుని అడవి బాట పట్టినారు... తప్పేం చేశారని ఆపరేషన్ కగార్ చేపట్టారు..? ఉన్నత చదువులు వదిలి ఉనికి మనిషి అయినందుకా..? దౌర్జన్యం చేసే దొరలను దారిలో పెట్టినందుకా..? కార్లు, బంగ్లాలు వదిలి కారడవుల్లో ఉంటున్నందుకా..? సంతోషాలు వదిలి సాధిస్తామని వెళ్లినందుకా..? ఏమి తెలుసని వాళ్ల గురించి..? ఉద్యమాన్ని ఎంచుకోవడానికి కారణాలు ఈ రాజులు, రాజకీయాలు. ఉగ్రవాదుల మీద లేని ఉద్యమ కారుల మీదు ఎందుకు..? ఆపరేషన్ కగార్ పేరిట ఎన్ కౌంటర్ చేయడంతో ఎన్నో కుటుంబాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి..మన దేశంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి చొరబడి మనపౌరులను చంపుతున్న వారిపై కన్నా మనదేశపు బిడ్డలైన మావోయిస్టులపైనే ఎక్కువ ఆపరేషన్లు ఎందుకు జరుగుతున్నాయో అర్థం కావడం లేదంటూ తిపిరి సుమ ఆ లేఖలో అస్త్రాలను సంధించారు.




### కన్నీటితో తడిసిన లేఖ!


'మిమ్మల్ని కలవాలని నాకు ఎప్పుడూ అనిపిస్తుంది.! దురదృష్టవశాత్తు ఇంతవరకు నాకు ఆ అవకాశం రాలేదు పెద్ద నాన్నా..' అంటూ ఆ లేఖలో సుమ ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పుడున్న క్లిష్టపరిస్థితుల్లోనైనా అడవులు వదిలి కుటుంబంతో కలిసి ఉండేందుకు బయటకు రండి. మీ ప్రస్తావేన వచ్చిన ప్రతిసారి నాలో తెలియని గర్వ, బాధ కలుగుతుంటాయని సుమ బాధపడింది. 'ఆపరేషన్ కగార్ పేరిట ఎన్‌కౌంటర్‌కు గురైన వారి కుటుంబాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి మనదేశంలోకి చొరబడి మన పౌరులను చంపుతున్న వారిపై కన్నా ఈ దేశపు బిడ్డలైన మీపై ఎందుకు ఇలాంటి ఆపరేషన్లు జరుగుతున్నాయో అర్థం కావడం లేదు' అంటూ సుమ ఆవేదన వ్యక్తం చేసింది.

### ఉగ్రవాదులపై లేని పగ .. ఉద్యమకారులపై ఎందుకు.?

'కన్నోళ్లను.. కట్టుకున్నోళ్లను విడిచి అడవుల బాట పట్టారు. పేదోళ్ల కష్టాలు తీరాలని మీ ఆనందాలను వదులుకుని, కార్లు బంగాళాలు కాదని, కారడవుల్లో ఉన్నారు' అంటూ సుమ లేఖలో ప్రస్తావించింది. అసలు ఉగ్రవాదుల మీద లేని పగ ఉద్యమకారుల మీద ఎందుకని.! ఎన్‌కౌంటర్ల వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. 'దేశం కోసం సమాజ నిర్మాణం కోసం వెళ్లిన మీరు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా తిరిగి ఇంటికి వచ్చేయండి.. మీకోసం ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న.. మమ్మల్ని మరవద్దు..' అంటూ కుటుంబ సభ్యులు పడుతున్న తాపత్రయాన్ని లేఖ ద్వారా తెలిపింది.!







### ఏం సాధించారని వాళ్లకీ సంబరాలు.?

మావోయిస్టులను దారుణంగా చంపి సంబరాలు చేసుకుంటూ స్వీట్స్ పంచుకుంటున్న దాన్ని చూస్తుంటే ఎంతవరకు ఇది సమంజసమో అర్థం కావడం లేదు. ఈ పరిస్థితుల్లో నన్ను చాలా బాధ కల్గిస్తోంది, ఇగ వస్తారు..ఇగ వస్తారు అని ఇంటి గుమ్మంలో ఇంకా మీ కోసమే ఎదరు చూస్తున్న మన కుటుంబం మేము ప్రేమతో ఆహ్వానిస్తున్నాం.!! అంటూ ముగించిన ఆ లేఖ సుమలో గూడు కన్నీటి ఉప్పెన ఉద్యమంలా ఉవ్వెత్తున లేచినట్టనిపించింది.!



“మహా భారతం.. కురుక్షేత్ర సంగ్రామంలో భీకర యుద్ధం జరుగుతోంది. హఠాత్తుగా.. శ్రీకృష్ణుడు ‘అశ్వత్థామ.. హతో హతః.. నరో..కుంజరో..’ అని పేర్కొనడంతో ద్రోణాచార్యుడు దుఃఖంతో యుద్ధాన్ని ఆపి ఆయుధాలను వదిలిపెడతాడంట.! అది కేవలం యుద్ధంలో బలమైన శత్రువును.. బలహీనంగా మార్చే మానసిక ఎత్తుగడా అంటారు.! సరిగ్గా అలానే..’ ఆపరేషన్ కగార్’ యుద్ధంలో కూడా పోలీసులు ఓ తెలివైన పాచిక విసిరారనిపిస్తోంది.! మావోయిస్టుల ఆత్మస్థైర్యాన్ని మరింత దెబ్బకొట్టేందుకు ‘హిడ్మా’ అరెస్ట్ అయ్యారు.. ఒడిశా పోలీసులకు పట్టుబడ్డారు.. భారీగా ఆయుధ సామగ్రితో లొంగిపోయారటన్న..’ వార్త ఒకటి గురువారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.! ఇప్పటికే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బసవరాజుతోపాటు మరో 27గురు సహచరులను కోల్పోయి కోలుకోలేని షాక్‌లో ఉ ఒడిపోయింది.! ఆ నెత్తుటి చారల తడి ఆరక ముందే.. మరోసారి పోలీసులు తెలివిగా విసిరిన పాచిక ‘మావోయిస్టు అగ్రనేత హిడ్మా’ అరెస్టు అని ప్రచారంలోకి వచ్చేసరికి ఉలిక్కిపడ్డారు. ’చిక్కడు-దొరకడు’ ..హిడ్మా’..! అన్నా పేరున్నోడు ఎలా చిక్కారని ఆరా తీసే లోపే .. పోలీసులకు చిక్కింది మూడు రాష్ట్రాల మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు ‘కుంజుమ్ హిడ్మా’ అని.. కేంద్ర కమిటీ సభ్యుడు ‘మాద్వి హిడ్మా’ కాదని తేలిపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.!

రాధారపు నర్సయ్య
(నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో)



# చిక్కడు.. దొరకడు..
# హిడ్మా!

## దండకారణ్యంలో మరోసారి ‘సంచలనం’.!

ఒడిశా పోలీసులకు చిక్కిన మావోయిస్టు హిడ్మా! అంటూ ప్రచారం

పట్టుబడింది ‘కుంజుమ్ హిడ్మా’ ఏరియా కమిటీ సభ్యులు

## మూడు రాష్ట్రాలకు మోస్ట్ వాంటెడ్

ప్రచారం జరిగింది మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు ‘మాద్వి హిడ్మా’ అని..

దీంతో ఒక్కసారిగా అంత ఈజీగా ఎలా దొరికాడని దేశవ్యాప్తంగా చర్చ

## ఆ-28వ మావోయిస్టు ఇతనేనా.? సర్వత్రా చర్చ

## ఎవరీ హిడ్మా? ఎందుకంత హడల్.!?

మావోయిస్టులలో..’మాద్వి హిడ్మా’ ఓ ప్రత్యేకం.! హిడ్మా ను ఇంతవరకు ఎవరు కూడా ప్రత్యక్షంగా చూడలేదు.. అయితే కొంతమంది రాజకీయ నాయకులు చెప్పిన వివరాల ప్రకారం.. హిడ్మా కు సుమారు ఓ 40 సంవత్సరాల వయసు ఉంటుంది. బక్కపలచని దేహంతో చాలా మృదువుగా మాట్లాడుతాడు అని.! గత యేడాది క్రితం ఛత్తీస్‌ఘడ్‌లో 10 మంది పోలీసులు దుర్మరణం చెందారు. అయితే ఈ ఘటన వెనుక హిడ్మా ఉన్నాడని ప్రచారం జరిగింది. గతంలో పోలీసులు తమ కాల్పుల్లో హిడ్మా చనిపోయాడని ప్రకటించారు. కానీ అనూహ్యంగా హిడ్మా పేరు మందు పాతర పేలుడులో ప్రముఖంగా వినిపించింది. హిడ్మా పేరు కేవలం ఈ ఘటన లోనే కాదు%ా% మావోయిస్టులు చేపట్టిన పలు విధ్వంసక కార్యక్రమాల్లో అతడు ఉన్నాడు. ఇంతకీ ఎవరు ఈ హిడ్మా.? మావోయిస్టుల్లో ఎందుకు కీలకంగా మారాడు.? స్థానిక పోలీసుల నుంచి కేంద్ర బలగాల దాకా ఎందుకు అతడిని టార్గెట్ చేశాయి.?

### ఇంతటి విధ్వంసం..ఇతను చేశాడా.?

అతడిని చూస్తే ఇతడేనా ఇంతటి విధ్వంసానికి పాల్పడింది అనిపిస్తుంది.. దాదాపు దశాబ్ద కాలంగా ఇతడు దండకారణ్యంలో ఉంటున్నాడు. మావోయిస్టులు పాల్పడిన అనేక విధ్వంసక కార్యక్రమాలకు ఇతడే రూపకల్పన చేశాడు. అనేకమంది పోలీసుల దుర్మరణాలకు కారణమయ్యాడు. దాదాపు పదికి పైగా దాడులకు కర్త, కర్మ, క్రియ గా వ్యవహరించిన హిడ్మా.. పదుల సంఖ్యలో భద్రత బలగాలను పొట్టన పెట్టుకున్నాడని పేర్కొంటుంటారు.

### మావోయిస్టు పార్టీ అతి చిన్న వయసు అగ్రనేత

1996బి97 ప్రాంతంలో తన 17వ సంవత్సరంలో హిడ్మా మావోయిస్టు పార్టీలో చేరాడు..అతడికి మాడావి, హిద్మల్లు, సంతోష్ అనే మారు పేర్లు ఉన్నాయి. ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో సుక్మా జిల్లాలోని పూవర్తి ఇతడి గ్రామం. ఈ గ్రామం నుంచి దాదాపు 40 నుంచి 50 మంది మావోయిస్టులు ఉంటారని ఒక అంచనా. మావోయిస్టు ఉద్యమంలోకి రాకముందు హిడ్మా వ్యవసాయం చేసేవాడు. హిడ్మా పెద్దగా ఎవరితో మాట్లాడడు. కొత్త విషయాలు నేర్చుకునేందుకు మాత్రం బాగా ఆసక్తి చూపిస్తాడు. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీతో కలిసి పనిచేసిన ఒక అధ్యాపకుడి ద్వారా ఇంగ్లీష్ నేర్చుకున్నాడు. తన మాతృభాష కాని హిందీని కూడా ఎంతో ఆసక్తిగా నేర్చుకున్న అతడు చదువుకున్నది కేవలం ఏడవ తరగతి మాత్రమే. హిడ్మా ను 2000 సంవత్సరం ప్రాంతంలో మావోయిస్టులకు అవసరమైన ఆయుధాల తయారీ విభాగంలో





వేశారు. ఆయుధాల తయారీ తో పాటు, మరమ్మతులు కూడా చేసేవాడు. గ్రెనేడ్లు, లాంచర్లు స్థానికంగా తయారు చేసేవాడు. 2001-2002 ప్రాంతాల్లో దక్షిణ బస్తర్ జిల్లా ప్లటూన్ విభాగంలో ఎదిగాడు. తర్వాత మావోయిస్టు సాయుధ విభాగం (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) లో చేరాడు. 2001 నుంచి 2007 దాకా అతడు సాధారణ మావోయిస్టు పార్టీ సభ్యుడు గానే ఉన్నాడు. కానీ సల్వాజుడుం ఎదుగుదల హిడ్మా ను మరింత యాక్టివ్ చేసింది. 1990 మధ్యలో ఒక దశలో బస్తర్ ప్రాంతంలో దెబ్బతిన్న మావోయిస్టు పార్టీ తిరిగి పుంజుకునేందుకు స్థానికుల్లో సల్వాజుడుం పై ఏర్పడిన ప్రతీకారమే ఒక కారణంగా తెలుస్తోంది.

### వరుస దాడులతో.. అంచెలంచెలుగా..

2007 సంవత్సరం మార్చి నెలలో ఉర్పల్ మెట్ట ప్రాంతంలో పోలీసులపై దాడి జరిగింది. ఇది హిడ్మా నాయకత్వంలో జరిగింది. ఈ ప్రమాదంలో 24 మంది సీఆర్పీఎఫ్ పోలీసులు మరణించారు. సాధారణంగా మావోయిస్టులు మందు పాతరల మీద ఆధారపడతారు. కానీ తొలిసారిగా ఆ ప్రాంతంలో ఆయుధాలతో తలపడ్డారు. ఏకంగా 24 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను హతమార్చారు. అయితే మావోయిస్టులను మందు పాతరల నుంచి తుపాకీల వైపు మళ్లించడంలో హిడ్మా పాత్ర పోషించాడు. అదే కాదు 2008బి09 ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఏర్పాటుచేసిన ఫస్ట్ బెటాలియన్ కు కమాండర్ అయ్యాడు. ఈ బెటాలియన్ బస్తర్ ప్రాంతంలో చురుగ్గా ఉంటుంది. 2011 దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీలో హిడ్మా సభ్యుడయ్యాడు. 2010 ఏప్రిల్ లో జరిగిన తాడిమెట్ల ఘటనలో 76 మంది పోలీసుల దుర్మరణానికి కారణవ-ుయ్యాడు. వాస్తవంగా హిడ్మా నేరుగా తుపాకులు పేల్చేది చాలా తక్కువ. కానీ దగ్గరుండి మిగతా మావోయిస్టులను నడిపిస్తాడు. ఎంతో అవసరం అయితే తప్ప తన దగ్గర ఉన్న తుపాకీ ఉపయోగించడు. ఇప్పటివరకూ హిడ్మా కు ఒక గాయం కూడా కాలేదు. మావోయిస్టు దళంలో బాగా పేరు వచ్చి దూకుడుగా సాగే మావోయిస్టులు ఎక్కువ కాలం కొనసాగలేరు. వారు చనిపోవడమో లేదా లొంగిపోవటమో జరుగుతుంది.కానీ, హిడ్మా అలా కాదు. ఇప్పటికీ మావోయిస్టులకు దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నాడు. అనేక రకాలైన దాడుల్లో కీలకపాత్ర పోషిస్తూనే ఉన్నాడు. ఆ మధ్య పోలీసులు అతడిని చంపామని ప్రకటించారు. కానీ నేను బతికే ఉన్నానని హిడ్మా ఒక లేఖ ద్వారా ప్రకటించాడు.!

### హిడ్మా స్థానంలో మరొకరికి బాధ్యతలు.!

మావోయిస్టు పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుస ఎన్‌కౌంటర్లలో అగ్రనాయకులు నేలరాలుతున్న నేపథ్యంలో పార్టీలో కీలక మార్పులు చేపట్టింది. సెంట్రల్ కమిటీ సభ్యత్వం నుంచి హిడ్మాను తొలగించింది. అతని స్థానంలో మరొకరికి దండకారణ్యం బాధ్యతలు అప్పగించింది.’ఆపరేషన్ కగార్’ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై వరుస దాడులు చేస్తోంది. వేల మంది సైన్యంతో మావోయిస్టు అడ్డా అయిన దండకారణ్యంలో పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసి మావోయిస్టులను ఏరిపారేస్తోంది. వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టు అగ్రనేతలతో సహా 400 మంది హతమయ్యారు. ఇలా మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బలు తగులుతున్నాయి. ఈక్రమంలో పార్టీ నాయకత్వంలో మార్పులు చేయాలని మావోయిస్టులు భావిస్తున్నారు. అలాగే కోవర్టులు కూడా పెరిగిపోవడంతో ఎవరిని నమ్మాలో..తెలియక తలలు పట్టుకుంటున్న మావోయిస్టులు పలు కీలక మార్పులు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే అగ్రనేత హిడ్మాను సెంట్రల్ కమిటీ సభ్యత్వం నుంచి తొలగించినట్లు తెలుస్తోంది.హిడ్మా స్థానంలో మరొకరికి బాధ్యతలు ఇటీవల వరుస పరిణామాలతో హిడ్మాను తొలగించాలని నిర్ణయం తీసుకున్న మావోయిస్టు పార్టీ.. అతని స్థానంలో మరొకరికి దండకారణ్య బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. దండకారణ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న హిడ్మాను తప్పించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### బలమైన కారణమే అయ్యుంటుందా.?

కావాలనే హిడ్మాను తప్పించారా.? లేక ఎన్ కౌంటర్లను అడ్డుకోవడంలో హిడ్మా ఫెయిల్ అయ్యారా.? అని మావోయిస్టు పార్టీ లో సందేహాలు మొదలయ్యాయి. పోలీసుల వ్యూహాలను తిప్పికొట్టేందుకు పార్టీ నాయకత్వంలో మార్పులు చేస్తోందా.? అనే చర్చ కూడా మొదలైంది. ఇక గతంలో మావోయిస్టు కేంద్ర కమిటీని ప్రభావితం చేసిన కీలక వ్యక్తుల్లో హిడ్మా ఒకరు కాగా.. 2017 సుక్మా దాడి తర్వాత హిడ్మాకు కీలక బాధ్యతలు అప్పగించింది మావోయిస్టు పార్టీ.

### కీలక నేతలకు..బరువైన బాధ్యతలు

మావోయిస్ట్ కేంద్ర కమిటీలో ‘పాటిరామ్ మాంఝీ’ ప్రస్తుతం మావోయిస్ట్ కేంద్ర కమిటీలో అతి పిన్న వయస్కుడు 54 ఏళ్ల పాటిరామ్ మాంఝీ. అతడి తలపై కోటి రూపాయల రివార్డు ఉ ఒది. ఒడిశా కమిటీలో దాదాపు అరడజను మంది కీలక సభ్యులు ఉన్నారని వర్గాలు తెలిపాయి. వీరిలో మోడెం బాలకృష్ణ అలియాస్ బాలన్న రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఇటీవలి నెలల్లో జరుగుతోన్న ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో బౌధ్ ప్రాంతంలో రాష్ట్ర స్థాయి-ుులో మార్పులు జరిగాయని, ఇతర ఏరియా కమిటీల పునర్నిర్మాణం కూడా జరిగిందని సమాచారం.

### కేంద్ర కమిటీతో పాటు తూర్పు దళంలోనూ మార్పులు

గతంలో మావోయిస్ట్ కేంద్ర కమిటీని ప్రభావితం చేసిన కీలక వ్యక్తుల్లో హిడ్మా కూడా ఉన్నారని తేలింది. 2017 సుక్మా దాడి తర్వాత హిడ్మాకు పదోన్నతి కల్పించి కీలకమైన స్థానంలో ఉంచారని నిఘా నివేదికలు సూచిస్తున్నాయి. ఇటీవల విడుదల చేసిన నివేదికలో ఇది ప్రతిబింబిస్తుందని ఈ విషయం గురించి తెలిసిన ఒక సీనియర్ అధికారి చెప్పారు. కేంద్ర కమిటీతో పాటు తూర్పు దళంలోనూ మార్పులు జరిగాయని నిఘా వర్గాలు భావిస్తున్నాయి.

### హిడ్మా కేంద్ర కమిటీ నుంచి తొలగింపు.?

మావోయిస్టు పార్టీలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయని పిస్తోంది.హిడ్మాను కేంద్ర కమిటీ నుంచి తొలగించినప్పటికీ, ఇప్పటికీ పిఎల్జీఏ బెటాలియన్ 1-కి కమాండర్ గా కొనసాగుతున్నాడు. ఇది మావోయిస్టు దళంలో అత్యంత కీలకమైన స్థానం మావోయిస్టు పార్టీలో పోలీసులకు అత్యంత మోస్ట్ వాంటెడ్ నాయకుడిగా, పోలీసు బలగాలకు సింహస్వప్నంగా మారిన మాడ్వి హిడ్మా అలియాస్ సంతోష్, హిద్మన్న, దేవా గురించి ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి. అటవీ ప్రాంతాలను ఆసరాగా చేసుకుని భద్రతా బలగాలపై మెరుపు దాడులకు పాల్పడే ఈ గెరిల్లా నాయకుడిని కేంద్ర కమిటీ నుంచి తొలగించారన్న వార్తలు ఇప్పుడు చర్చనీయంగా మారాయి. ఓ వైపు మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజు ఎన్‌కౌంటర్ కావడంతో హిడ్మా ఎక్కడ ఉన్నాడన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌కు హిడ్మా స్పందన ఎలా ఉ ఒడనుంది? ప్రస్తుత నిర్బంధ పరిస్థితుల్లో హిడ్మా వెనక్కి తగ్గుతాడా లేదా భద్రతా బలగాలను నివ్వెరపరిచే దాడులకు సిద్ధపడతాడా అన్న ఉత్కంఠ నెలకొంది.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
30 మే 2025




# ఎస్ఆర్‌హెచ్ నుంచి ఐదుగురు ఔట్!



**హైదరాబాద్:** ఐపీఎల్ 2025 సీజన్ ముగిసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) జట్టు నిరాశాజనకమైన ప్రదర్శన తర్వాత, 2026 మెగా వేలానికి ముందు జట్టులో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. జట్టు కూర్పును బలోపేతం చేసుకోవడానికి, కొంతమంది ఆటగాళ్లను విడుదల చేయాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించని లేదా అధిక ధర పలికిన ఆటగాళ్లను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పీఎల్ 2025 వేలంలో షమీని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలు, గత సీజన్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా అతను ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. 9 మ్యాచ్‌లలో 6 వికెట్లు మాత్రమే తీసి, 11.23 ఎకానమీ రేటుతో పరుగులు సమర్పించుకున్నాడు. అతని అధిక ధర, ప్రస్తుత ఫామ్ దృష్ట్యా, %ూ=ఎ% అతనిని విడుదల చేసి, యువ భారతీయ పేసర్లపై పెట్టుబడి పెట్టాలని చూస్తోంది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపాను %ూ=ఎ% రూ. 2.40 కోట్లకు కొనుగోలు చేసింది. స్పిన్ విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో జంపాను తీసుకున్నప్పటికీ, అతను ప్రభావం చూపలేకపోయాడు. 2025లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడి, 8 ఓవర్లలో 94 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మాత్రమే తీశాడు. అతను త్వరగా గాయపడటం, అతని పేలవమైన ఫామ్ జట్టుకు భారంగా మారాయి. తీష్ కుమార్ రెడ్డిని %ూ=ఎ% రూ. 8 కోట్లకు అట్టిపెట్టుకుంది. అతను గత సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, 2025 సీజన్‌లో మాత్రం నిలకడగా రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో 11 మ్యాచ్‌లలో 178 పరుగులు మాత్రమే చేసి, బంతితో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అతని అధిక రిటెన్షన్ ధరను పరిగణనలోకి తీసుకుంటే, జట్టు బలోపేతం కోసం నితీష్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అతను 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో సెంచరీ మినహా, మిగిలిన మ్యాచ్‌లలో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. అతని అధిక ధర, అస్థిరమైన ఫామ్ కారణంగా, %ూ=ఎ% అతనిని విడుదల చేసి, కొత్త ఓపెనింగ్ లేదా వికెట్ కీపింగ్ ఆప్షన్ కోసం వెతికే అవకాశం ఉంది. బ్యాట్స్‌మెన్ అభినవ్ మనోహర్‌ను %ూ=ఎ% రూ. 3.2 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 2025 సీజన్‌లో 7 మ్యాచ్‌లలో కేవలం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మధ్యకాలంలో అతని ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. కాబట్టి, సన్‌రైజర్స్ హైదరాబాద్ అతని స్థానంలో మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించే అవకాశం ఉంది. ఈ ఆటగాళ్లను విడుదల చేయడం ద్వారా %ూ=ఎ% తమ పర్స్‌ను పెంచుకొని, 2026 మెగా వేలంలో జట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా భారతీయ బౌలర్లు, ఆల్‌రౌండర్లపై దృష్టి సారించే అవకాశం ఉంది.

## చరిత్రకు అడుగు దూరంలో విరాట్ కోహ్లీ



ఐపీఎల్ 2025లో విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు చాలా బాగా రాణిస్తోంది. విరాట్ కోహ్లీ జట్టుకు కెప్టెన్ కాకపోయినా జట్టు బాధ్యత ఇప్పటికీ ఆయన భుజాలపైనే ఉంది. విరాట్ కోహ్లీ కూడా ఈ బాధ్యతను చాలా బాగా నిర్వర్తిస్తున్నాడు. ఈ సీజన్‌లో కోహ్లీ మంచి దూకుడుతో బ్యాటింగ్ చేస్తున్నాడు. విరాట్ కోహ్లీ బ్యాటింగ్ చూస్తుంటే చాలా త్వరగా టీ20 ఇంటర్నేషనల్ నుంచి రిటైర్ అయినట్లు అనిపిస్తుంది. ఇంతలో విరాట్ గొప్ప రికార్డుకు చాలా దగ్గరగా వచ్చాడు. కోహ్లీ వెస్టిండీస్ దిగ్గజం కీరన్ పొలార్డ్, పాకిస్తాన్ జట్టుకు చెందిన షోయబ్ మాలిక్ రికార్డులను అధిగమించే అవకాశం ఉంది. టీమిండియా, ఆర్సీబీ రన్ మెషీన్ విరాట్ కోహ్లీ టీ20 క్రికెట్‌లో గొప్ప బ్యాటర్లలో ఒకడు. విరాట్ కోహ్లీ టీ20 క్రికెట్‌లో 412 మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో విరాట్ కోహ్లీ 42.01 సగటు, 134.75 స్ట్రైక్ రేట్‌తో 13488 పరుగులు చేశాడు. అత్యధిక టీ20 పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో ఉన్నాడు. అదే సమయంలో వెస్టిండీస్‌కు చెందిన కీరన్ పొలార్డ్ 13537 పరుగులతో నాల్గవ స్థానంలో, పాకిస్థాన్ జట్టుకు చెందిన షోయబ్ మాలిక్ 13571 పరుగులతో ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ ఇంకా ఐపీఎల్‌లో మూడు మ్యాచ్‌లు ఆడగలడు. ఈ జాబితాలో ఈ ఇద్దరు బ్యాటర్లను విరాట్ కోహ్లీ సులభంగా అధిగమించగలడు. కీరన్ పొలార్డ్‌ను అధిగమించడానికి విరాట్ కోహ్లీకి 50 పరుగులు, షోయబ్ మాలిక్‌ను అధిగమించడానికి 84 పరుగులు అవసరం. విరాట్ కోహ్లీ ప్రస్తుత ఫామ్‌ను చూస్తే ఈ లక్ష్యం విరాట్ కోహ్లీకి చాలా సులభం అనిపిస్తుంది. విరాట్ కోహ్లీ మే 29న పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగే ఐపీఎల్ మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఆడతాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ మంచి ఇన్నింగ్స్ ఆడితే వారిద్దరినీ అధిగమించే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఏ భారతీయుడు ఈ స్థానాన్ని సాధించలేకపోయాడు. విరాట్ కోహ్లీ అలా చేసిన మొదటి భారతీయుడు అవుతాడు. పంజాబ్ కింగ్స్ జట్టుపై విరాట్ కోహ్లీ మరో 30 పరుగులు చేస్తే ఆ జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డులకెక్కుతాడు. ఇప్పటివరకు పంజాబ్ కింగ్స్ జట్టుపై విరాట్ కోహ్లీ 1104 పరుగులు చేశాడు. ప్రస్తుతం ఈ రికార్డు ఆస్ట్రేలియా దిగ్గజం డేవిడ్ వార్నర్ పేరిట ఉంది. డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్ జట్టుపై 1134 పరుగులు చేశాడు. ఒక ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు నమోదు చేసిన డేవిడ్ వార్నర్ రికార్డును సమం చేసేందుకు విరాట్ కోహ్లీ అడుగుదూరంలో నిలిచాడు. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ అర్ధ శతకం సాధిస్తే డేవిడ్ వార్నర్ సరసన చేరుతాడు. విరాట్ కోహ్లీ ఈ ఐపీఎల్ సీజన్లో ఇప్పటివరకు 8 హాఫ్ సెంచరీలు చేశాడు. 2016 ఐపీఎల్ సీజన్లో డేవిడ్ వార్నర్ 9 ఫిఫ్టీలు సాధించాడు. విరాట్ కోహ్లీ ఐపీఎల్ 2025లో 13 ఇన్నింగ్స్‌లలో 60.20 సగటు, 147.91 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 602 పరుగులు చేశాడు. ఈ సారి ఆర్సీబీ విజయంలో విరాట్ కోహ్లీ చాలా కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ ఫైనల్ వరకు ఈ ఫామ్‌ను కొనసాగించాలనుకుంటున్నాడు. ఐపీఎల్ 2025లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ ఆరెంజ్ క్యాప్ గెలుచుకునే రేసులో కూడా ఉన్నాడు.



### బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే

## బౌలింగ్ ఎంచుకున్నా

**ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్**

**బెంగళూరు:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి చాలా కఠినంగా కనిపిస్తోంది. పిచ్ పూర్తిగా గడ్డితో కవర్ చేసింది ఉంది. వీలైనంత వరకు ఆరంభ ఓవర్లలోనే ఈ అడ్వాంటేజ్‌ను వాడుకోవడానికి ప్రయత్నిస్తాం. గత మ్యాచ్‌లో ప్రతీ ఒక్కరు 100 శాతం కంటే ఎక్కువ ఎఫర్ట్ పెట్టారు. జితేశ్, సాల్ట్, కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబర్చారు. తుది జట్టులో ఒక మార్పు చేశాం. నువాన్ తుషారా స్థానంలో హజెల్ వుడ్ తిరిగొచ్చాడు.'అని రజత్ పటీదార్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేసేవాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగే చేయాలనుకున్నాం. ఇక్కడి రికార్డ్స్ ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లకే అనుకూలంగా ఉన్నాయి. కాబట్టి మాకు విజయం దక్కుతుందనే ఆశతో ఉన్నాను. ప్రేక్షకుల నుంచి మద్దతు అవసరం. వారి అరుపులు మాకు శక్తినిస్తాయి. మా ఓపెనర్ల ఫియర్‌లెస్ గేమ్ అద్భుతం. మార్కో జాన్సెన్ స్థానంలో అజ్మతుల్లా ఆడుతున్నాడు.'అని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. తుది జట్లు:

**పంజాబ్ కింగ్స్:** ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, కైల్ జేమీసన్

**ఆర్‌సీబీ:** విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటీదార్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ(కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.

## విరాట్‌కు ఏది ఉత్తమమో తెలుసు

**మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్**



టీమ్‌ఇండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ ప్రకటనతో యావత్ క్రికెట్ ప్రపంచం షాక్?కు గురైంది. అకస్మాత్తుగా ఎందుకు రిటైర్ అయ్యాడని మాజీలు సైతం ఆశ్చర్యపోయారు. అయితే విరాట్ నిర్ణయం క్రికెట్ ఫ్యాన్స్?తోపాటు మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ 8ఏళ్ల కూతురు హినయాను కూడా బాధించిందట! అవును, ఈ విషయాన్ని భజ్జీనే స్వయంగా వెల్లడించాడు. ఇటీవల బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన హర్భజన్, విరాట్?తో? జరిగిన సంభాషణను రివీల్ చేశాడు. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం తాను విరాట్ కోహ్లీతో మాట్లాడినట్లు చెప్పాడు. ఎందుకు ఇలా చేశావు అని కూడా అడిగానని అన్నాడు. అయితే ఇదే విషయంపై తన కూతురూ కూడా మాట్లాడిందట. 'డాడీ, విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడు' అంటూ తనను అడిగిందట. అంతటితో ఆగకుండా, తనే స్వయంగా విరాట్?కు మెసేజ్ చేసిందని భజ్జీ చెప్పాడు. 'నేను విరాట్?ను అడిగాను, ఎందుకిలా చేశావని. అయితే విరాట్ ఎందుకు రిటైర్ అయ్యాడని నా కూతురు హినయ నన్ను ప్రశ్నించింది. అలాగే ఏకంగా విరాట్?కే మెసేజ్ చేసింది. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, నువ్వు ఎందుకు రిటైర్ అయ్యావు?' అని అడిగింది, దీనికి విరాట్ కూడా స్పందించాడు. 'బేటా, ఇట్స్ టైం' అని రిప్లై ఇచ్చాడు. విరాట్?కు ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ పేర్కొన్నాడు. అలాగే టీమ్‌ఇండియా కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. ఇది సరైన ఎంపికేనని అన్నాడు. కానీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని ఇంగ్లాండ్ పర్యటన యువ భారత్?కు కఠిన సవాల్ విసురుతుందని చెప్పాడు. 'ఇంగ్లాండ్ టూర్? కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్, విరాట్ లేకండా సిరీస్ నెగ్గడం యువ జట్టుకు అంత ఈజీ కాదు. అయితే కొందరికి నేనిచ్చే సలహా ఏంటంటే, పర్యటన ఇంకా ప్రారంభం కాలేదు. అందుకే ఇప్పుడే ఓ అంచనాకు రాకూడదు. ఒకవేళ మ్యాచుల్లో ఓడినా ఫర్వాలేదు. ఎందుకంటే వారు నేర్చుకుంటారు. కానీ గిల్, పంత్ బృందం అద్భుతంగా ఆడుతుందని అనుకుంటున్నా' అని భజ్జీ వ్యాఖ్యానించాడు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...













# గద్దర్ అవార్డులు

## గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.

- ఉత్తమ చిత్రం - కల్కి
- ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
- ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్
- ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)
- ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
- ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)
- ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
- ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
- ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
- ఉత్తమ సంగీత దర్శకుడు - బీమ్స్ (రజాకార్)
- ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు
- ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
- ఉత్తమ గాయకుడు - సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన)
- ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2)
- ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ)
- స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
- స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్)
- బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు)
- 2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు
- బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్
- నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు





## ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
## ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
## ఉత్తమ నటిగా నివేదా థామస్
## ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
## వివరాలు ప్రకటించి జయసుధ, దిల్‌రాజ్







**హైదరాబాద్, మే 29:** గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

## రామాయణం యాక్షన్ సీన్స్

భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.





## నేడు మహేశ్ ఖలేజా రీ రిలీజ్

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెఫరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. బహుశా ఖలేజా బాకీ బడ్డది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గద్దర్ అవార్డులతో చిత్ర సంస్థల అభినందనలు

### అవార్డులు దక్కినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు



తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నిర్మాణసంస్థలు కృతజ్ఞతలు తెలిపాయి. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇందులో పలు సినిమాలు అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా నిర్మాణసంస్థలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్టులు పెట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి దర్శక, నిర్మాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ అవార్డుల్లో లక్కీ భాస్కర్ సినిమా హవా చూపింది. ఏకంగా నాలుగు అవార్డులను (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటర్) సొంతం చేసుకుంది. ఇది టీమ్‌కు ఎంతో గర్వకారణమని నిర్మాణసంస్థ పేర్కొంది. ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపింది. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' అవార్డును సొంతం చేసుకుంది. దీనిపై నిర్మాణసంస్థ వైజ యంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. చిత్ర బృందాన్ని ప్రోత్స హించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలి పింది. ఉత్తమ పరిచయ దర్శకుడిగా 'కమిటీ కుర్రాళ్లు'కు గాను యధు వంశీ అవార్డును సొంతం చేసుకున్నారు. వంశీకి అవార్డు ఇచ్చినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెబుతూ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్ పోస్ట్ పెట్టింది. 'కమిటీ కుర్రాళ్లు టీమ్‌కు ఇదో ఒక మైలురాయి. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, సినిమాటో గ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా కృతజ్ఞతలు. మా శ్రమను గుర్తించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ సభ్యుల కు ధన్యవాదాలు. ఈ గుర్తింపు మా గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంది. ఇక 'ఆయ్' సినిమా ఉత్తమ ప్రజా దరణ పొందిన చిత్రంగా నిలిచింది. దీంతో చిత్రబృందం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొంది.

Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# ఆర్టీసీ బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించాలి

### బీసీ సంఘం ఆధ్వర్యంలో డిపో కార్యాలయంలో వినతిపత్రం అందజేత

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలో టిజిఆర్టీసీ బస్టాండ్ లో మౌళిక సదుపాయాలు కల్పించి, ప్రయాణికులకు ఉన్న సమస్యలపై, యాదగిరి, డిప్యూటీ సూపర్నెంట్ గారికి వినతి పత్రం బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్,బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది,, బస్టాండ్ లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు, కావున ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది, మరియు 50 సంవత్సరాల క్రితం మిర్యాలగూడ బస్టాండు కట్టడం జరిగింది అప్పుడు ఉన్న వసతులు మాత్రమే ఉన్నాయి బస్టాండు పై భాగాన పెచ్చులూడి ప్రయాణికుల మీద పడుతున్నాయి కావున ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు, ప్రైవేట్ అండర్ టేకింగ్ బస్సులు బస్టాండ్ ఆవరణాల్లో రాత్రిపూట నిలుపుతున్నారు. ఆ బస్సులు యాజమాన్యాల ఇంటి దగ్గర కాకుండా బస్టాండ్లో నిలుపుతున్నారు కావున ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది, మరియు మంచి నీటి సౌకర్యము లేదు, దొంగతనాలు జరిగిన పిదఫా సీసీ కెమెరాలు చూసి వారిని పట్టుకోవదానికి అసలు సీసీ కెమెరాలు పనిచేయడం లేదు, కావున పాలకులు దయవుంచి మిర్యాలగూడ బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని ప్రయాణికుల కు వసతులు కల్పించాలని, కోరారు, బస్టాండ్ ఆవరణ లో వర్షపు నీరు నిలుస్తుందని ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు, బస్టాండ్ ను విస్తరించాలని తెలియజే సారు , వీలైతే హైటెక్ బస్టాండ్ మిర్యాలగూడ బైపాస్ రోడ్ లో నిర్మించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది భారతి అసిస్టెంట్ మేనేజర్, బీసీ నాయకులు కిరణ్ , ప్రవీణ్ సంతోష్, కుమార్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

### వికాలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్ మరియు రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీజ్ ఖాన్



**నేటి సాక్షి ,నారాయణపేట, మే 29 :** తెలంగాణ రాష్ట్రంలోని ఇద్దరు దివ్యాంగులై ఉండి పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే వివాహ ప్రోత్సాహకాని ఇద్దరికీ వర్తించే విధంగా జీవో జాబ్ చేయడం హర్షించదగ్గ విషయమని వికాలాంగుల రాజ్యాధికార సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్ మరియు రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీజ్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. పేట జిల్లాలోని ఉట్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ గతంలో దివ్యాంగులు ఎవరైనా పెళ్లి చేసుకుంటే 3000 రూపాయలు వచ్చేవి వాటిని 50 వేలకు పెంచి ఆ తర్వాత 1,16కు గత ప్రభుత్వం పెంచడం జరిగింది కానీ గతంలో కూడా ఇద్దరు దివ్యాంగులకు పెళ్లి చేసుకుంటే ఇద్దరికీ ఇవ్వాలన్న డిమాండు గతంలో కూడా ఉండేది కానీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పైన ఉన్న ప్రేమ అభిమానంతో దివ్యాంగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి యొక్క అభ్యుదయాన్ని కొరకు ఇప్పుడు ఇద్దరూ దివ్యాంగులై ఉండి పెళ్లి చేసుకుంటే వివాహ ప్రోత్సాహాన్ని ఇద్దరికీ వర్తించే విధంగా జీవో జారీ చేయడం పట్ల వాళ్లు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సంబంధిత శాఖ మంత్రి శ్రీమతి సీతక్క గారికి వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య వర్మ గారికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకొని త్వరలో 6000 రూపాయలు పెన్షన్ వర్తించే విధంగా చూడాలని వాళ్లు ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వీరితోపాటు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం-నాణ్యమైన విద్యను పొందుదాం




### మాజీ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట,మే 29 :** ప్రభుత్వ బడులు నిలబడాలని చదువులో అంతరాలు పోవాలని రాష్ట్ర పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి తెలిపారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం చేపట్టిన జీపు జాత నారాయణపేటకు చేరింది. టీఎస్ యుటిఎఫ్ నాయకులు, సిఐటియు నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు స్వాగతం పలికారు. గురువారం (29/5/2025) ఉదయం స్థానిక పాత బస్టాండ్ దగ్గర మరియు చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా దగ్గర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ తో పాటు తెలంగాణ పౌర స్పందన వేదిక కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని విశాలమైన తరగతి గదులు, పాఠశాలలు ఉన్నాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, వర్క్ బుక్కులు,ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, రాగి జావా అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని కోరారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్యాబోధన, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశలను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టమని మన ఊరు- మనబడి,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలలి ద్వారా మౌలిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేవీ మంగా గారు, కమిటీ సభ్యులు నాగమణి, కావ్య, ధన మూర్తి, జిల్లా నాయకులు కే భీమయ్య, శ్రీమతి శశిరేఖ, వెంకట్ నాయక్, గోవిందు, మోహన్, మాణిక్యప్ప,సీఐటీయూ నాయకులు వెంకటరామారెడ్డి అంజిలయ్య గౌడ్, కాశప్ప, జిల్లా ఉపాధ్యక్షులు నరహరి, రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు




**నేటి సాక్షి,నారాయణపేట, మే 29 :** పేట జిల్లాలోని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ఇతర సంక్షేమ పథకాలకు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే అధికారులు అందజేస్తున్నారని, లబ్దిదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు, శ్రేణులు సంసిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల్లో భూ భారతి గ్రామసభలు

**నేటి సాక్షి,వేమనపల్లి :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి గ్రామ సభలను మండలంలోని 30 రెవిన్యూ గ్రామాల్లో వచ్చే నెల 3 నుంచి 20వరకు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎ.సంధ్యరాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూసమస్యలున్న వారు గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# పాత గోడ కూలి 9 మేకల మృతి

### రూ, రెండు లక్షల ఆస్తి నష్టం



**నేటి సాక్షి,నారాయణపేట,మే 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కొండేటి తిరుమలప్ప కు సంబంధించిన 9 మేకలు నిన్న సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో కురిసిన వర్షానికి పాత ఇంట్లోకి వెళ్లిన 9 మేకల పై పురాతనమైన గోడలు ఒక్కసారిగా ఆ మేకలపై గోడ కూలడంతో 3 మేకలు తప్పించుకున్నాయి. మిగిలిన 9 మేకలు మరణించడం జరిగింది. అకాలంగా దాదాపుగా రూ,2,00,000/- గా నష్టపోయిన కొండేటి తిరుమలప్ప కు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాము.


# తిరుమలయ్య ను పరామర్శించిన పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, మే 29 :** పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో , గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండేటి తిర్మలయ్య గారికి చెందిన 9 మేకలు గోడ కూలీ దుర్మరణం చెందడం జరిగినది. ఇట్టివిషయన్ని తెలుసుకున్న నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి గారు తక్షణమే స్పందించి ,మరికల్ మండల రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్ళి, నిరుపేద కుటుంబం అయిన తిర్మలయ్య గారి కుటుంబాన్ని , ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరడం జరిగింది. వీరితో పాటు మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు పోలెమోని రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ గోపాల్, పి రఘు, ఏర్గడ్ పల్లి తిరుపతయ్య,రామకృష్ణ రెడ్డి,కురమయ్య, అశోక్, సత్యనారాయణ, మోగులప్ప, అంజప్ప, కిష్టన్న తదితరులు వున్నారు.

# నడవలూరులో గంగమ్మ జాతరకు సారె సమర్పణ

### భూమనతో కలసి సారె ఇచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో జరిగే గంగమ్మ జాతరకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సారె సమర్పించారు. అలాగే తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి వెళ్లిన సారెను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆయనతో కలసి సమర్పించారు. గురువారం గంగమ్మ జాతరకు సారె తీసుకు వెళ్లి గ్రామంలో జాతర నిర్వాహకులకు అందజేశారు. గ్రామంలోకి వచ్చిన భూమన, చెవిరెడ్డి సారెలకు మహిళలు కర్పూర హారతులు ఇచ్చి సాదర ఆహ్వానం పలికారు. అనంతరం నడివీధి గంగమ్మకు సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడవలూరు గణపతి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు యెద్దుల చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు వల్లేటి డిల్లీ భాను కుమార్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిపిరెడ్డి యోగానందరెడ్డి, సతీష్ రెడ్డి,పి.వాసు రెడ్డి,పి.రాము, గంగరామిరెడ్డి,టి గిరిధర్ రెడ్డి,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, మురళీ కృష్ణ రెడ్డి,ఇరగమరెడ్డి, నెల్లేపల్లి వెంకటేష్, ధనుంజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
30 మే 2025


# మానసిక వేదనతోనే పంచాయతీ కార్యదర్శి మృతి

## రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు బలరాం



**నేటి సాక్షి - జగిత్యాల :** మంచిర్యాల జిల్లా ఇంధన్ పల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శిగా పనిచేస్తున్న ఎర్రోజు చంద్రమౌళి పని ఒత్తిడి, మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులతోనే గుండెపోటుతో మృతి చెందాడని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు బలరాం ఆరోపించారు. మంచిర్యాల జిల్లాలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జగిత్యాల పట్టణానికి చెందిన చంద్రమౌళి బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు గురువారం నిర్వహించగా పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు, టీఎన్జీవో, టీజీవో, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా జగిత్యాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులు రాత్రనకా పగలనకా కష్టపడుతూ గ్రామాలలో పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి బడ్జెట్ రాకపోయినా గ్రామ పంచాయతీల లో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వము నుండి ఒత్తిడి వస్తుండడంతో స్వంతంగా డబ్బులు ఖర్చు చేసి బిల్లుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని, గ్రాంట్ ఉన్నప్పటికీ ఆ బిల్లులు మంజూరు కాక పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గుండెపోటుతో మృతి చెందిన చంద్రమౌళికి ప్రభుత్వం నుండి దాదాపు నాలుగు లక్షల రూపాయలు బిల్లులు రావాల్సి ఉందని, ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి, యూనియన్ నాయకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో చాలా రోజుల నుండి మానసిక వేదన అనుభవిస్తున్నాడన్నారు. ఓవైపు పని ఒత్తిడి, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన తో చంద్రమౌళి మృతి చెందాడని అన్నారు. చంద్రమౌళి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లోఉన్న గ్రామపంచాయతీ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పూదరి నరేందర్, బాబురావు, శ్రవణ్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, టీఎన్జీవో జగిత్యాల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు రామ్ కిషన్ రావు, నయీమ్ సిద్దిపేట జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మురళి , సంతోష్ నాయకులు శ్రీనివాస్ నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి

## యోగాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి. - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి... యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు సంయుక్తంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్కు నందు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన యోగాంధ్ర- 2025 శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జూ క్యూరేటర్ సెల్వం, డి ఎఫ్ ఓ వివేక్, యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం లో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంచామని అన్నారు. ఈ నెల 21 న మహిళా వర్సిటీలో యోగా దినోత్సవాన్ని ప్రారంభించామని, అప్పటి నుండి ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహన వచ్చేలా రానున్న రోజుల్లో మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన 5 ప్రదేశాల్లో భాగంగా నేడు ఎస్.వి జూ పార్క్ నందు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తిరుమల, శ్రీహరి కోట, చంద్రగిరి కోట, శ్రీకాళహస్తి, యోగా పై పలు అవగాన కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని అన్నారు. యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని తెలిపారు అలాగే ప్రతి ఒక్కరు ఇంకో నలుగురికి యోగ చేయడం వల్ల ప్రయోజనాలను వివరించి వారి చేత కూడా యోగాను చేయించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి నలుగురు మాస్టర్ ట్రైనర్ లను ఏర్పాటు చేశామని వారు ఒక్కొక్కరు 200 మందికి ట్రైనింగ్ ఇచ్చి ప్రతి మండలంలో, గ్రామంలోని ప్రతి పౌరుడికి యోగా పై అవగాహన కలిగేలా చూస్తున్నామని. సుమారు జిల్లాలో 10 లక్షల మంది యోగా లో ప్రావీణ్యం పొందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖ పట్టణంలో గౌ.ప్రధానమంత్రి హాజరు కానున్న కార్యక్రమానికి కూడా జిల్లా నుండి యోగా లో శిక్షణ తీసుకున్న వారిని పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగ పై అవగాహన కలిగేలా అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతట చేపడుతామని తెలిపారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 21న విశాఖపట్నం లో సుమారు ఐదు లక్షల మంది తో యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. మునిసిపల్, మండల, గ్రామ స్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహన్, సాంఘిక సంక్షేమ సాధికారతాధికారి మరియు నోడల్ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, టూరిజం శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అటవీశాఖ అధికారులు మరియు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆయుష్ సిబ్బంది, స్థానిక ప్రజలు,యువత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మందకృష్ణ మాదిగ కీ ఘన స్వాగతకి సిద్ధం కండి

- చలో వరంగల్ విజయవంతం చేద్దాం
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కని. రవి మాదిగ
- ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రం లోని ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి ...ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ మాదిగ మహేశ్వరం మండలం అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ ఎర్ర గణేష్ మాదిగ మహేశ్వరం మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని మరియు అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. కులం పేరు చెప్పుకోవడానికి భయపడే స్థాయి నుండి మాదిగ పేరు పక్కన పద్మ శ్రీ తీసుకొచ్చిన మహనీయుడు పల్లెలో పలకరింపుకి రాష్ట్రపతి భవన్ లో బలంగా పలకరించిన గనుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి ఘనస్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్మాడ అర్జున్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ,ఎర్ర శేఖర్ మాదిగ, తిరుమలి కృష్ణ మాదిగ,ఎర్ర నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు....

# నడవలూరు గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతర

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం, చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు గురువారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా నడవలూరు గ్రామంకు విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నడవలూరు గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధా రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి సీనియర్ నాయకులు చేకూరి జనార్ధన్ చౌదరి, కమలాకర్ రెడ్డి,నాయకులు సాయి ప్రతాప్ రెడ్డి, కిశోర్ రెడ్డి, దినేష్ రెడ్డి, వసంత నాయుడు, మాధవి, నాగరాజు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవం సభ వాల్ పోస్టర్ విడుదల



**నేటి సాక్షి, నారాయణపేట, మే 29 :** తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటై 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల 31న రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గారు, పాల్గొన్న టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ వారధి నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల పృథ్వీరాజ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఇతర సీనియర్ జర్నలిస్టులులి .

# రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు



**నేటి సాక్షి,నారాయణపేట, మే 29 :** బాసర రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్ను మహబూబ్నగర్‌లో ఏర్పాటు చేసిన నేపథ్యంలో జిల్లాకు చెందిన శాసనసభ్యులు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి గారు, వాకిటి శ్రీహరి , జనంపల్లి అనిరుధ్ రెడ్డి,, చిట్టెం పర్ణికా రెడ్డి , తూడి మేఘా రెడ్డి , వీర్లపల్లి శంకర్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి గారిని కలిశారు.


# ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ హైస్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. జమాతే ఇస్లామి హింద్ కొరుట్ల, రాయికల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి 3వందల మంది ప్రజలు వైద్య సేవలు పొందారు. జగిత్యాలకు చెందిన వైద్యుల బృందం డాక్టర్ శశికాంత్రెడ్డి, డాక్టర్ ఒడ్నాల రజిత, డాక్టర్ మిర్జా ఇనాయత్బేగ్, డాక్టర్ చింత రమేష్ లు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేసారు. సంఘ నాయకులు ఇలియాసా[illegible]న్, శంశీర్, నయూం ఉద్దీన్, ఆరిఫా[illegible]న్, మసూద్ అలీ, మాసూమ్ అలీబేగ్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## మిగులు భాషా పండితుల పదోన్నతులకు కృషి చేస్తా

### టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొంరయ్య



**నేటిసాక్షి, రాయికల్:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొంరయ్య గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుచున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ఎమ్మెల్సీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ భాషా పండితుల సమస్యలపై వినతిపత్రం అందజేసారు. ఈ వినతిపత్రం లో 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెరీదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు, హిందీ పండితులను నియమించాలని, మిగిలిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు. 60శాతం పి.ఆర్.సి ని ప్రటింపజేసి పెండింగ్ డి.ఎ. లు, పెండింగ్ బిల్లులు మంజూరు చేయించాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఆటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామి ఇచ్చారని తెలిపారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన చెవెళ్లే ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి,చేవెళ్ల(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో గురువారం రూ.కోటి 60 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి పహాడీ షరీఫ్ పోలీస్ పరిధిలోని జల్పల్లి గ్రామానికి చెందిన బామండ్ల భవాని (24) అనే యువతి అదృశ్యం.బుధవారం ఉదయం 9 గంటల సమయంలో గౌతమి కళాశాల, శంషాబాద్‌కు సర్టిఫికెట్లు తీసుకునేందుకు వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాలేదని తల్లి బామండ్ల బాలమణి ఫిర్యాదు చేశారు.యువతి ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉండగా,బంధువుల వద్ద వెతికినప్పటికీ సమాచారం లభించలేదని తెలిపారు. ఆమెను ఓ మహేష్ అనే యువకుడు



తీసుకెళ్లి ఉండవచ్చున్న అనుమానంతో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.యువతి ముఖ ఆకారం ఓవల్,రంగు తెలుపు,ఎత్తు 5.2 అడుగులు,తెలుగు మాత్రమే మాట్లాడగలదని తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విజయలక్ష్మి అలియాస్ భూమిక కు నివాళులర్పించిన..



**నేటి సాక్షి ప్రతినిధి,కేశంపేట్(చిక్కిరి.శ్రీకాంత్) :** ఈ నెల 21 నా ఛాతీష్గడ్ నారాయణపూర్ లో జరిగిన ఎన్కౌంటర్ లో కేశంపేట మండలం వేణుల్నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని తీసుకురావటానికి కుటుంబ సభ్యుల చేసిన ప్రయత్నాలు కూడా చూసాము. ఆఖరికి పోలీసులు ఆ శవాన్ని ఇవ్వకుండా వాళ్ళే అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని మంటగలిపిన ఘటన కూడా చూసాము. వీటిని వ్యతిరేకిస్తూ షాద్ నగర్ లో ప్రజాసంఘాల నిరసనలు కూడా జరిగాయి.విజయలక్ష్మి అలియాస్ భూమిక శవాన్ని తీసుకురాలేక కనీసం ఆఖరి చూపు కూడా చూసుకోకుండా బాదాప్త హృదయాలతో తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులు ఈరోజు ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, వన్నాడ శివ గౌడ్ , సాయి కిరణ్ గౌడ్ బంధు మిత్రులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధునికి శ్రద్ధాంజలి ఘటించిన చెవిరెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**శతాధిక వృద్ధుడు, 43 ఏళ్లు పంచాయతీ సర్పంచ్ గా ప్రజలకు సేవలు అందించి, 103 ఏళ్లు వయస్సులో మృతి చెందిన విప్పర్ల రెడ్డెప్ప నాయుడు భౌతిక కాయానికి చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెడ్డెప్ప నాయుడు కుమారుడు వాసుదేవ నాయుడు, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చెర్లోపల్లి సర్పంచ్ గా, శ్రీ ఆంజినేయ స్వామి ఆలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా సేవలు అందించిన విప్పర్ల రెడ్డెప్ప నాయుడు మరణం సమాజానికి తీరని లోటన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని, ప్రజలకు మంచి చేయడం మాత్రమే తెలిసిన రెడ్డెప్ప నాయుడుకి చెర్లోపల్లి గ్రామస్తులు 43 ఏళ్లు సర్పంచ్ గా పాలించే అవకాశం ఇవ్వడం ఆయన నిజాయితీ రాజకీయాలకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. రెడ్డెప్ప నాయుడు వారసునిగా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న వాసుదేవ నాయుడుకు అంతా మంచే జరుగుతుందని, జరగాలని ఆశిస్తున్నట్టు చెప్పారు. రెడ్డెప్ప నాయుడుకు నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మల్లం చంద్రమౌళి రెడ్డి పలువురు పార్టీ నేతలు, స్థానికులు వున్నారు.

# షరతులు లేకుండా పథకాలు అమలు చేయాలి

- లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర
- మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్



**నేటిసాక్షి, రాయికల్:** తెలంగాణా ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్యువ వికాసం సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని జిల్లా పరిషత్ మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీఅర్ఎస్ పట్టణ, మండల నాయకులతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్ట కరమన్నారు. అరగుంట లో ఇల్లు కడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తధానుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణ బిల్లులను అప్పటి టీఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇత్తేసీ పొత్తు కూడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు శిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు శిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూ ల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణలు అందించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాణి సాయి కుమార్,ఎనగందుల ఉదయ శ్రీ, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ ఎంపీటీసీ లు నాగరాజు, రాజేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీరాముల సత్య నారాయణ,పిప్పోజి మహేందర్ నాయకులు గంగారం, ప్రశాంత్ రావు, సోహెల్, శ్రీను, గంగాధర్ ,రామచంద్రం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు విక్రయించాలి

### పేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నేటి సాక్షి, నారాయణపేట, మే 29 :** నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. నారాయణపేట టౌన్ లో ఎస్సై వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారి దినకర్ లు సంయుక్తంగా విత్తనాలు ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.

# సర్వీస్ కి సంబంధించిన సమాచారాన్ని ఆన్లైన్ లోనే నమోదు చేయాలి

### పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్




**నేటి సాక్షి,నారాయణపేట, మే 29 :** నారాయణపేట జిల్లాలో పరిధిలో ఉన్న పోలీసు అధికారులు , సిబ్బంది అందరూ తమ తమ సర్వీస్ కు సంబంధించిన సమాచారానంత ఆన్లైన్ లోనే జరగాలని నారాయణపేట ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. గురువారం ఉదయం లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ డిపిఓ కార్యాలయానికి వెళ్లి ప్రత్యక్షంగా పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క సర్వీస్ సమాచారాన్ని ఎలా ఆన్లైన్ లో ఎలా నమోదు చేస్తున్నారు. నమోదు చేసే సమయంలో ఏలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకుని జిల్లాలోనీ పోలీసుల సర్వీస్ సమాచారాన్ని అంత లీవ్స్, ట్రాన్స్ఫర్స్, పనిష్మెంట్స్, రివార్డ్స్ , ఇంక్రిమెంట్స్, సాలరీస్, అటాచ్మెంట్స్, ప్రమోషన్స్ తదితర వివరాలను ప్రతి ఒక్కరు హెచ్ఆర్ఎంఎస్ ఆన్లైన్ లోనే జరగాలని తెలిపారు. పోలీసు అధికారుల సిబ్బంది సెలవులకు సంబంధించి ప్రతిదీ ఆన్లైన్లోనే పంపించాలని, పేపర్ ద్వారా వస్తే సెలవులు ఇవ్వడం జరగదని తేల్చి చెప్పారు. అనంతరం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిధిలోని పోలీసు, అధికారులకు సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పిపిటి ద్వారా ఉద్యోగి సర్వీస్ సమాచారాన్ని సిబంది వివరించారు. జిల్లా పోలీసుల సమాచారాన్ని ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలి చేసే సమయంలో ఇబ్బందులు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని పోలీసులు ప్రతి ఒక్కరూ తమకు సర్వీస్ కి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో జరుగుతున్నాయని జిల్లాలో కూడా ప్రతి ఒక్కరు హెచ్ఆర్ఎంఎస్ ని సద్వినియోగం చేసుకొని వేగవంతంగా తమ వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండీ. రియాజ్ హుల్ హక్, సీఐ లు, ఎస్సై లు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
30 మే 2025


# కేంద్రంలో రైతు ప్రభుత్వం -రాష్ట్రం లో రాక్షస ప్రభుత్వం

- మద్దతు ధర పెంచడం హర్షనీయం.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**నేటిసాక్షి, రాయికల్:** :రానున్న ఖరీఫ్ సీజన్ కు సంబందించి పద్నాలుగు రకాల పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచుతూ 2.70లక్షల కోట్ల బడ్జెట్ విడుదల చేయడం హర్షనీయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. రాయికల్ పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మరోసారి రుజువయిందని రాష్ట్రములో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట రాక్షసంగా ప్రవర్తిస్తోందని విమర్శించారు. రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయడంలో విఫలం అయిందన్నారు.అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయితే పట్టించుకునే నాథుడే లేడన్నారు.ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీలు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి పదిహేను వేలు రైతు భరోసా, కౌలు రైతులకు ఏడాదికి పన్నెండు వేలు, ధాన్యం క్వింటాలుకు అయిదు వందలు బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేసి రాక్షసానందం పొందుతుందన్నారు. సకాలంలో వరిధాన్యం కొనుగోళ్లు ప్రారంభించక పోవడం వల్ల రైతులు మిలర్లను ఆశ్రయించడంతో తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు.ఉత్పత్తి అయిన ధాన్యంలో సగానికి పైగా మిలర్లకే అమ్ముకున్న మిగిలిన ధాన్యాన్ని కూడా కొనలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసిందని తడిసి రంగు మారిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో ఎవరైనా దుష్ప్రచారం చేస్తే కేసులు పెట్టండి అని స్వయంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం రాక్షస పాలనను తలపిస్తోందని అన్నారు.ఈ సమావేశంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, బన్న సంజీవ్, కునారపు భూమేష్,మహిళా మోర్చా నాయకురాల్లు సాంబారి కళావతి, దురిశెట్టి మమత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

- ల్యాండ్ పోలింగ్ విధానం తీసుకురావాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు
- సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి.కిషన్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గుర్క. జైపాల్ యాదవ్ ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన ఫార్మసిటీ భూముల అంశాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గ హయాంలో కేటాయించిన భూములకు కంపైన్సేషన్ ఇవ్వాలని ఎకరానికి గుంట చొప్పున ఇల్ల జాగను ఇల్లు కట్టుకోవడానికి కేటాయించి పట్టాలివ్వడం జరిగిందని అదేవిదంగా భూములు తీసుకున్న అందరికి పట్టాలు అందజేయలేదని మిగతా వారందరు కూడా పట్టాలు అందజేయాలని అట్లాగే ప్లేస్మెంట్ కూడా చూపించాలని కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.. ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఫార్మసిటీకి ఇచ్చిన భూములను తిరిగి వెనక్కి ఇచ్చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు. కచ్చితంగా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ముందుగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆ భూములను తిరిగి రైతులకు అప్పగించాలనీ, ఆ తర్వాత ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అంతే కాకుండా, గుర్రంగూడ, కురుమల్గూడ ప్రాంతంలో 70 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న రైతులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి నోటీసులు జారీ చేసి భూములు లాగేసుకోవడం సరైన పని కాదని, అట్టి భూములను ల్యాండ్పూలింగ్ విధానంలో తీసుకోవాలని కోరుతూ కలెక్టరికి ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో...బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు పట్టలు అందజేసిన దేప భాస్కర్ రెడ్డి

**ఆకుల మైలారం గ్రామంలో 51 అలాగే రాచులూరు గ్రామంలో 35 మంది లబ్ధిదారులకు పట్టాలు**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని ఆకులమైలరం గ్రామంలో 51 ఇండ్లు మరియు రాచలూరు గ్రామాలలో 35 ఇండ్లకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి అనంత రం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ ,సరికొండ మల్లేశ్,సరికొండ జగన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్దేకర్ సురేందర్,దాంతోజు నరసింహ చారి,శ్రీశైలం,గుర్రం బాబు ,రావుల సురేష్,అశోక్ ,చంద్రయ్య ,రాజు మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి,రావుల జంగయ్య,గుర్రం యాదయ్య, ఆలం శ్రీకాంత్ ,రావుల సత్యం, గుర్రం ,రజినీకాంత్ ,పాల రాజు ,గొరిగె పవన్, గుర్రం శివ ,పాండు, మల్లేష్, అమరీందర్శివ, గండు సూరి, సత్యం, నరసింహా ,వెంకటేష్ ,లాడే శ్రీశైలం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే... పేదవాడికి న్యాయం జరుగుతుంది

- పెండ్యాల గ్రామంలో ఇంద్రమ్మ ఇల్లు మంజూరు: నరేందర్ రెడ్డి
- ఇందిరమ్మ రాజ్యంలో.. పేదోడి కళ్ళల్లో ఆనందం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రతి ఒక్క వ్యక్తికి గౌరవంతో నివసించే ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కె.ఎల్.ఆర్. కృప కృషితో ఇంద్రమ్మ ఇల్లు పథకం అమలు వేగంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో పెండ్యాల గ్రామ పంచాయతీ లో ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగయ్య, బాలరాజ్, అంజయ్య, విజేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మరియు ఇంద్రమ్మ కమిటీ మెంబర్లు అంజయ్య, బాలకృష్ణ, మున్వార్, మాజీ ఉపసర్పంచి గౌస్, యాచారం లలిత, నరసింహ, యాదయ్య, మాజీ వార్డ్ మెంబర్ జంగయ్య తొంట నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందం కలిగించింది. ఇంద్రమ్మ ఇల్లు పథకం ద్వారా పేదలకు మౌలిక అవసరమైన నివాసం కల్పిస్తూ, సామాజిక న్యాయానికి దోహదపడుతుంది.

## కాంగ్రెస్ రాజ్యంలోనే సొంత ఇంటి కల

**నాగిరెడ్డిపల్లిలో భూమిపూజ :నడికుడ శివ**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఈ రోజు ఇంద్రమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కంచె జయసుధ మాట్లాడుతూ, ఇందిరమ్మ సొంత ఇంటి కల ఇప్పుడు నిజమవుతుంది, అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు: మహేశ్వరం నియోజకవర్గ ఐఎన్టీయుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ, ఇంద్రమ్మ కమిటీ ఉపాధ్యక్షులు నడికుడ యాదయ్య మరియు గ్రామ శాఖ అధ్యక్షులు నడికుడ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొండూరు గణేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నడికుడ కార్తీక్, శేఖర్,రోహిత్, కొండూరి జంగయ్య, ఏర్పుల యాదయ్య,కంచె నరసింహ, తిమ్మాపూర్ చెన్నకేశవులు కారోబార్,సోషల్ మీడియా ప్రతినిధి ఎర్ర నవీన్ కుమార్ అమీర్పెట్ ఈ కార్యక్రమం గ్రామస్థులందరిలో ఆనందాన్ని కలిగించింది. ఇంద్రమ్మ ఇళ్ల ప్రాజెక్టు ద్వారా పేదవారికి నివాస వసతి కల్పన చేస్తూ ప్రభుత్వం ఎంతో గొప్ప పని చేస్తోంది.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి!

**విప్రో యాజమాన్యాన్ని తీరును ఖండించిన నడికుడ శివ.**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండల కేంద్రంలో.. విప్రో కంపెనీ నిర్వహణ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టియుసి కార్మిక శాఖ మహేశ్వరం అధ్యక్షుడు నడికుడ శివ.విప్రో సంస్థలో పని చేస్తున్న కార్మికులు వేతన పెంపు కోసం విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో,యాజమాన్యం పట్ల అన్యాయంగా వ్యవహరించి, ఉద్యోగాల నుండి తొలగించిందని ఆయన పేర్కొన్నారు.ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన నడికుడ శివ,వేతన పెంపు అడగడమే ఏ కర్మచర్యనా? కార్మికుల హక్కుల కోసం మాట్లాడిన వారిని తొలగించడం మానవత్వానికి,శ్రమ చట్టాలకు విరుద్ధం.బాధితులను వెంటనే తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతున్నాం.లేకపోతే కార్మిక సంఘాల పరమైన పోరాటం తప్పదు, అని హెచ్చరించారు. అతను మాట్లాడుతూ, ప్రతి కార్మికునికి న్యాయం జరగే వరకు ఐఎన్ టియుసి వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు.కార్మికుల ఐక్యతే బలమని, అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** పెద్దమందడి మండలం దొడ గుంటపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త కొమ్ము అంజలమ్మ వైఫ్ ఆఫ్ శాంతన్న ఆహ్వానం మేరకు వారి కుమార్తె కొమ్ము శిరీష నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు, విట్ట వెంకటేశ్వర రెడ్డి, సింగల్ విండో మెంబర్ వెంకటేశ్వర పూజ రెడ్డి, కొమ్ము చెన్నయ్య, గజ్జారాములు,కొమ్ము మన్నెం, పానుగంటి సురేష్ కుమార్, కొమ్ము శ్రీనివాసులు, గోపల్పేట్ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ వద్దే

## జగిత్యాలలో..శివ సాయి టిఫిన్ సెంటర్ సీజ్

**నేటి సాక్షి - జగిత్యాల :**జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తాలో ఉన్న శివసాయి టిఫిన్ సెంటర్ను ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష గురువారం సీజ్ చేశారు.మంగళవారం సాయంత్రం అక్కడ టిఫిన్ చేసిన తరువాత కొంతమంది అస్వస్థతకు గురికావడం, ఆహారం కారణంగానే ఫుడ్ పాయిజన్ అయిందని తేలడంతో బాధితులు అధికారులను ఆశ్రయించారు.తదనంతరం టిఫిన్ సెంటర్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయగా, అక్కడ పాడైన, కుళ్ళిన ఆహార పదార్థాలు లభించాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హొటల్ను తాత్కాలికంగా మూసివేశారు. శాంపిల్స్ను సేకరించి ల్యాబ్కి పంపినట్లు అధికారులు తెలిపారు.

**జరంత..సూస్కుంట తినుండ్రి**

బయట తినే సమయంలో ఆహారం యొక్క నాణ్యతపై జాగ్రత్త వహించాలి. అనుమానం ఉన్న చోట తినడం నివారించండి. ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించండి. ఈ విధంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.ఎన్ రవి, సోషల్ మీడియా ఇన్చార్జి నాగరాజు కొమ్ము తిర్మలయ్య తదిరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

- సంఘాన్ని బలోపేతం చేయండి
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య




**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం నిరంతరం అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. బుధవారం వనపర్తిలోని టీఎన్ జీవో భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతు న్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించ కుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. వనపర్తి జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు అంబటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. సన్నాహక కమిటీ ఏర్పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా మహాసభ నిర్వహణకు తొమ్మిది మంది సభ్యులతో జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో అంబటి స్వామి దిశ, శేఖర్ ఆంధ్రప్రభ, రాములు నవతెలంగాణ, పోరుగంటి చెన్నయ్య ప్రజాజ్యోతి, హుస్సేన్ తెలుగుసత్తా, శివన్నయాదవ్ పోలీస్ నిఘా, కుమారస్వామి జోగులాంబ టీవీ, రామకృష్ణారెడ్డి ఆంధ్రప్రభ, బాలరాజు నగరనిజం, తదితరులు సన్నాహక కమిటీలో పాల్గొన్నారు...

# నేటి సమాజానికి జర్నలిజం ఎంతో అవసరం ఉంది

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు మామిడి సోమయ్య
- జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ నిటారుగా నిలబడుతుంది -బండి విజయ్




**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** టి డబ్ల్యూ జె ఎఫ్ వనపర్తి జిల్లా సన్నాహక సమావేశం గురువారం వనపర్తి పట్టణం తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్లు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ నేటి సమాజానికి జర్నలిజం అనేది అవసరమని, జర్నలిస్టు అనేవారు రాజకీయ నాయకులకు వత్తాసు పలకడం కాదు ప్రజల పక్షాన, జర్నలిస్టుల పక్షాన నిజమైన జర్నలిస్టులు నిలబడాలని వారు అన్నారు. ఉపాధ్యక్షులు బండి విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్గా పిలువబడే జర్నలిజం, నేడు సంఘాల రూపంలో ఏర్పడి కొంతమంది వ్యక్తులు కొన్ని సంఘాలు అధికార పార్టీలకు అమ్ముడపోతున్నాయని, ఫెడరేషన్ అనేది నిటారుగా నిలబడి జర్నలిస్టుల పక్షాన కొట్లాడుతుందని, ఈ జర్నలిస్టు ఫెడరేషన్ అనేది కులాలకు మతాలకు అతీతంగా పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు హుస్సేన్, కార్యదర్శి శేఖర్ తో పాటు వివిధ మండలాల బాధ్యులు జర్నలిస్టు ఫెడరేషన్ లో నూతనంగా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఉన్నత విద్యాలయం మంజూరు

**దివిటిపల్లి దగ్గర "ట్రిబుల్ ఐటీ" నిర్మాణానికి జిఓ ఎంఎస్ నెంబర్ 24ను జారీ**



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు పాలమూరులోనే విద్యాబోధన అందించే విధంగా ఉమ్మడి పాలమూరు జిల్లా జాతీయ రహదారి పక్కన దివిటిపల్లి దగ్గర ట్రిబుల్ ఐటీ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేస్తూ గురువారం జిఓ ఎంఎస్ నెంబర్ 24ను జారీ చేసింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వాకిటి శ్రీహరి ముదిరాజ్, తూడి మేఘారెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, చిట్టెం పర్ణికరెడ్డిలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ఆయన ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దివిటిపల్లి దగ్గర ట్రబుల్ ఐటీ నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు గౌరవ ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రిబుల్ ఐటీ మంజూరుకి సహకరించిన రాష్ట్ర ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి కి, ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ట్రిబుల్ ఐటీ నిర్మాణం చేపడితే ఉన్నత విద్యను అభ్యసించే నిరుపేద విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు..

# కంపెనీ డాక్యుమెంట్లను బయటకి ఇస్తే కఠిన చర్యలు

- సింగరేణి ఉద్యోగులు అధికారులకు డైరెక్టర్ సూచన
- కంపెనీ సమాచారం కోసం బెదిరించే వారినిలెక్క చేయవద్దు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :**గోప్యత గల కంపెనీ డాక్యుమెంట్లను బయటి ఇస్తే కఠిన చర్యలు బెదిరింపులకు, ఒత్తిడికి గురి చేసే సమాచారం యాజమాన్యానికి తెలియజేయండి సింగరేణి ఉద్యోగుల అధికారులకు సింగరేణి డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్ ) సూచన సింగరేణి భవన్, మే 29, 2025 సింగరేణి సంస్థకు సంబంధించిన గోప్యనీయ సమాచారాన్ని తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు కంపెనీ ఉద్యోగులని, అధికారులని బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురి చేస్తున్నట్లు తెలుస్తోందని, ఇటువంటివారు ఏ స్థాయిలో ఉన్న వారైనా లెక్క చేయాల్సిన అవసరం లేదని, కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని, కానీ డాక్యుమెంట్లను కానీ ఇతరులెవ్వరికీ ఇవ్వకూడదని సంస్థ డైరెక్టర్ పి పి పర్సనల్ గురువారం నాడు ఒక సర్క్యులర్ లో పేర్కొన్నారు. కీలకమైన శాఖల్లో ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని, గోప్యత పాటించాలని, బయటి వ్యక్తుల బెదిరింపులు లేదా ఒత్తిడులకు లోనై, కీలక సమాచారాలను, డాక్యుమెంట్లను ఇతరులకు అందజేయడం దుష్ప్రవర్తనగా భావించటం అవుతుందని హెచ్చరించారు. ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. గోప్యత గల సమాచారం కోసం డిమాండ్ చేస్తూ, ఒత్తిడి చేసే వ్యక్తుల సమాచారాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, ఈ విధంగా ఫిర్యాదు చేసే వారి సమాచారం బయటకు వెల్లడి కాకుండా కంపెనీ జాగ్రత్త వహిస్తుందని, బెదిరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక తర్వాత కూడా ఎవరైనా కంపెనీ యొక్క కీలకమైన, గోప్యనీయ సమాచారాన్ని బయటకు వెల్లడించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు. అలాగే కంపెనీలో వివిధ కింది శాఖల నుండి పై శాఖల వారికి పంపించే నోట్ ఫైల్స్, ముఖ్యమైన పత్రాలను అత్యవసర సందర్భంలో కంపెనీ మెయిల్ ద్వారా పంపించవచ్చుని, కానీ వాట్సాప్ ద్వారా మాత్రం పంపించకూడదని మరొక సర్క్యులర్ లో డైరెక్టర్ పా హెచ్చరించారు. వాట్సప్ ద్వారా పంపిస్తున్న సమాచారం ఇతరులకు లీక్ అయ్యే అవకాశం ఉంది. కాబట్టి దీనిని కంపెనీ నోట్ ఫైల్స్, సమాచార ఫైల్స్ పంపించడానికి వినియోగించవద్దని ఆదేశించారు.

## ఓ మిత్రమా.. ఈ పరమార్థం తెలుసుకో...

**నేటి సాక్షి ప్రతినిధి :** జడ్జి తీర్పు రాస్తే ఒకరికి ఉరి..న్యాయమూర్తి గుండెలో ఆరని సెగ.. రాస్తున్న వెన్నులో సిరా ఆవిరి..! రహదారికి ఎంత క్షమ..గుండె మీద తంతున్నా చేరుస్తుంది గమ్యం..కిడ్నీ అమ్మితే ఒకరి కృతజ్ఞత..బాగయ్యే అమ్మ రుగ్మత..ఈరోజు చేసిన ఇడ్లీ వడలు అమ్ముడైపోతే నేటి రాబడి రేపటికి పెట్టుబడి పెళ్లి సంబంధం కోసం తిరుగు..ఎన్నో చెప్పుల జతలు అరుగు..ఒకనాడు అమ్మాయి తండ్రికి ఇప్పుడు అబ్బాయి నాన్నకి..! చాన్నాళ్ళయింది ఇంకు పెన్ను తీసి.. రాస్తుంటే సిరాబుడ్డి కళ్లలో ఆనందాల తడి పెళ్లి అవుతోంది..బంధువులు సగం తాగి వదిలేసిన మజా..పనోళ్ల ఇంట్లో పిల్లలకు మరునాడు మజా..నిరుద్యోగికి ఎన్నో కడుపు నిండని రోజులు..వచ్చే ఉద్యోగం చెయ్యడానికి పనికిమాలిన పోజులు..! పెట్రోల్ ఖరీదు పెద్ద నోట్లలో..డిజిటల్ మాయలో కనపడని చిల్లర కోట్లలో..వినాయక చవితి సందట్లో..డీజే సౌండ్లతో ప్రాణాలు గుప్పిట్లో.. ముగిసిన పశువు కత..యజమాని రుణం చెప్పుల జత..



సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

## మెట్ పల్లి లో నేడు ఉచిత వైద్య శిభిరం



**నేటి సాక్షి, మెట్ పల్లి :** పట్టణంలోని సాయి శ్రీనివాస్ హాస్పిటల్ లో నేడు ఉచిత వైద్య శిభిరం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నాం 3గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అని వైద్యులు టి.వెంకటసాయి, బెజ్జరపు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం పురస్కరించుకొని ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉచిత వైద్య శిభిరం లో నేత్ర సమస్యలు, జనరల్ సమస్యలకు చూడనున్నారు. నియోజకవర్గం ప్రజలు ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ని పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ మే 29 :** మేడిపల్లి మండలం రంగాపూర్ గ్రామం లో వొద్దినేని హరిచెరన్ రావు తండ్రి వొద్దినేని సురేందర్ రావు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను చోప్పదండి మాజి MLA సుంకే రవిశంకర్. పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అయన వెంట మేడిపల్లి మాజీ ఎంపీటీసీ మకిలి దాస్. మోతే రాజుకుమార్. BRS నాయకులు తదితరులు ఉన్నారు.

## నేడు ఐటి శాఖ మంత్రి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం రీజియన్ కేంద్ర కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఐ ఎన్ టు యు సి సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరవడం జరిగింది. ఇట్టి సమావేశంలో మాట్లాడుతూ... కార్మికుల సమస్యల గురించి రేపు తేదీ 30-05-2025 (శుక్రవారం) నాడు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు,జన్మదినం సందర్భంగా, అన్నీ గనులు మరియు విభాగాలు లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఆదేశించడమైనది. అదేవిధంగా అదే రోజు సాయంత్రం 4:30 గంటలకు, రామగుండం-1, గోదావరిఖనిలోని జనక్ భవన్లో జరుగబోయే జన్మదిన వేడుకల్లో యూనియన్ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్. ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అందుకుగాను యూనియన్కు చెందిన ముఖ్య నాయకులు, సెంట్రల్ నాయకులు, కాంట్రాక్టు విభాగం, మహిళా విభాగం, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను.

## శివాలయం పునర్మాణానికి రూ, 25 వేల ఆర్థిక సహాయం



**నేటి సాక్షి,నారాయణపేట,మే 29:** పేట జిల్లాలో ని ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామంలో స్వయంభూ శ్రీ కడపరాయ స్వామి సన్నిధిలో శివాలయం పునర్నిర్మాణం లో భాగంగా నా వంతుగా రూ,25 వేల రూపాయలు దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి వీరశైవ లింగాయత్ మండల గౌరవ అధ్యక్షుడు శ్రీ బసవరాజ్ శ్రీ తిప్పయ్య పూజారి శ్రీ నంబి నాగార్జున కమిటీ మెంబర్స్ శ్రీ నర్సింహారెడ్డి శ్రీ తిమ్మయ్య శ్రీ నర్సింలు శ్రీ కృష్ణయ్య గౌడ్ శ్రీ రమేష్ భీమ్ శంకర్ శ్రీ ప్రవీణ్ ముడుమాల్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ అశోక్ గౌడ్ మరికల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
30 మే 2025


# సాగులో కృత్రిమ మేధస్సు రైతుకు సహాయపడేనా?

- విజ్ఞానం విత్తనంగా మారిన కాలంలో రైతు విజేతగా నిలవగలడా?
- వ్యవసాయంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రైతుకు నూతన దిక్సూచి.
- వ్యవసాయ నిపుణులు జి. అజయ్ కుమార్.




**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** మన దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం మూల స్తంభం. ఇది కోట్లాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా మారింది. అయినప్పటికీ, వ్యవసాయం ఇప్పటికీ ఆశలతో నిండిన జూదంలా మిగిలిపోయింది. అతివృష్టి, అనావృష్టి ,మారిన వాతావరణ పరిస్థితులు, ధరల అస్థిరత, నాణ్యమైన విత్తనాలు లేకపోవడం, మార్కెట్ సమాచారం కొరత వంటి అనేక సమస్యలు రైతు భవితవ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఏ ఐ) రూపంలో కొత్త ఆశాకిరణం వ్యవసాయ రంగంలో కనిపిస్తోంది. ఇది రైతుకు , అనుభవ జ్ఞానం, ఆధునిక విజ్ఞానం సమన్వయంతో ముందడుగు వేయడానికి దోహదపడుతోంది. ఎందుకు అవసరం కృత్రిమ మేధస్సు వ్యవసాయానికి ? ఈ రోజుల్లో రైతు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:వాతావరణ మార్పుల వల్ల పంట నష్టాలు, అధిక పెట్టుబడి ఖర్చులు,అనిశ్చితమైన మార్కెట్ పరిస్థితులు,పంటలపై ముందస్తు సమాచారం, సలహాల లేమి వంటి ప్రధాన సమస్యలు రైతులు సాగులో ఎదుర్కొంటున్నారు, ఈ సవాళ్లను ఎదుర్కొనే ప్రయత్నంలో సాంకేతికత. కృత్రిమ మేధస్సు రైతుకు ఎంతో దోహదపడుతాయి, భవిష్యత్తు వాతావరణ అంచనాలు, మట్టిలో పోషకాల విశ్లేషణ, తెగుళ్లు, వ్యాధుల గుర్తింపు,పంటల ఆరోగ్యం పర్యవేక్షణ,నీటి యాజమాన్యం,మార్కెట్ ధరల విశ్లేషణ,ఇవన్నీ కచ్చితత్వంతో రైతుకు ముందస్తుగానే సులభంగా, చేరవేసే పరిస్థితిని ఏ ఐ కల్పిస్తుంది. ,ఏ ఐ వ్యవసాయానికి తోడ్పడుతున్న ముఖ్య రంగాలు, వాతావరణ విశ్లేషణ,ఏ ఇ ఆధారిత పరికరాలు వర్షపాతం, ఉష్ణోగ్రత, వాతావరణం లోని తేమ, లాంటి ఎన్నో అంశాలను శాస్త్రీయంగా అంచనా వేస్తాయి. దీని ద్వారా:సాగు కాలాన్ని నిర్ణయించటం,నీటి నిర్వహణలో ముందస్తు చర్యలు విపత్కర వాతావరణానికి ముందుగానే తగిన ఏర్పాట్లు,మట్టి విశ్లేషణ,స్మార్ట్ సెన్సార్లు, ఏ ఐ పద్ధతుల ద్వారా మట్టిలో పోషకాల స్థాయిని గుర్తించి, దానికి అనుగుణంగా పంట ఎంపిక చేయడం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చు, పెట్టుబడులు తగ్గించుకోవచ్చు, పురుగులు, తెగుళ్ల గుర్తింపు,ఏ ఐ ఆధారిత మొబైల్ యాప్‌లు (ఉదా: ప్లాంటెక్స్) మొక్కల ఫోటోను విశ్లేషించి తెగుళ్లు, వ్యాధులపై తక్షణ సమాచారాన్ని అందిస్తాయి, తద్వారా త్వరితగతిన నివారణ చర్యలు చేపట్టవచ్చు,పంటల ఆరోగ్యం విశ్లేషణ, డ్రోన్ల ద్వారా తీసిన చిత్రాలను ఏ ఐ విశ్లేషించి మొక్కల నీటి అవసరం, పోషక లోపాలు గుర్తించి, సరైన పరిష్కారాలు అందిస్తుంది. మార్కెట్ ధరల అంచనాలు, గతపు ధరల డేటా ఆధారంగా ఏ ఐ భవిష్యత్తులో వచ్చే ధరలపై అంచనాలను చూపిస్తుంది. ఇది రైతుకు ముందస్తుగా మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించడంలో తోడ్పడుతుంది. అలాగే ఏ పంట వేస్తే మంచి ధరలు పొందవచ్చో ముందుగానే తెలుసుకోవచ్చు, భారతదేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఏ ఐ సేవలు,క్రాపిన్, ఫసల్, దేహత్, అగ్రి నెక్స్ట్ లాంటి కొన్ని దేశీయ సంస్థలు ఏ ఐ ఆధారిత వ్యవసాయ సేవలును ఇప్పటికే రైతులకు అందిస్తున్నాయి. ఇస్రో ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పంటల పర్యవేక్షణ,గూగుల్ ఎర్త్ ఇంజన్, ఐ బి యం వాట్సన్ లాంటి అంతర్జాతీయ టెక్నాలజీలు వ్యవసాయ రంగంలో వినియోగంలో ఉన్నాయి. బెంగళూరులోని సంస్థ అభివృద్ధి చేసిన 'కిసాన్ జిపిటీ' దేశీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలపై పూర్తి సమాచారం అందిస్తోంది. ఏ ఐ వల్ల రైతుకు కొన్ని లాభాల : దిగుబడుల పెరుగుదల %-% సరైన సమాచారం ద్వారా ముందస్తు జాగ్రత్తలతో సాగులో అధిక దిగుబడులు పొందవచ్చు.,రసాయన వినియోగం తగ్గింపు అవసరమైన సమయంలో అవసరమైన చోట మాత్రమే అగ్రి ఇన్పుట్స్ ఉపయోగించడం వలన పెట్టుబడి తగ్గించుకోవచ్చు, పంట నష్ట నివారణ %-% వాతావరణ హెచ్చరికలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ముందుగానే పంట నష్ట నివారణ చర్యలు చేపట్టవచ్చు, ఆర్థిక భద్రత %-% మార్కెట్ ధరల అవగాహన,పరిసరాల రక్షణ %-% మట్టి, నీరు, జీవ వైవిధ్యం పరిరక్షణ చేపట్టవచ్చు కొత్త వంగడాల సృష్టిలో ఏ ఐ పాత్ర,వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పెరుగుతున్నాయి. వీటిని తట్టుకోగల బలమైన వంగడాల అవసరం పెరిగింది. జనరేటివ్ ఏ ఐ సాయంతో:కొత్త వంగడాల డిజైన్ వేగంగా చేయడం,అధిక దిగుబడులు, వ్యాధుల నిరోధకత కలిగిన రకాలను అభివృద్ధి చేయడం జన్యు సమాచారం ఆధారంగా తగిన మార్పులు సూచించడం జరుగుతుంది.,ముందున్న సవాళ్లు:గ్రామీణ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం లోపం,ఏ ఐ సేవల ఖర్చు ఎక్కువగా ఉండడం,గ్రామాల్లో ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ లాంటి మౌలిక వసతుల కొరత ,స్థానిక భాషల్లో ఏ ఐ సేవలు అందుబాటులో లేకపోవడం కృత్రిమ మేధస్సు(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)అనేది కేవలం సాంకేతిక సాధనం మాత్రమే కాదు , రైతు కష్టానికి విలువను చేకూర్చే మార్గం. ఇది మట్టిని చూడగలిగే మెదడు, పంటను అంచనా వేయగలిగే దృష్టి మార్గం . కృత్రిమ మేధస్సు అనేది రైతుకు ప్రత్యామ్నాయం కాదు అది కేవలం రైతు కష్టాన్ని సులభతరం చేయడానికి తోడుగా నిలిచే ఒక సాధనం .ఏ ఐ ని భవిష్యత్తు ధాన్యాగారంగా భావించి రైతుకు చెరువులో ఉంచాలి అప్పుడే రైతు ఆర్థికంగా ఉన్నత స్థితిలోకి చేరుకోగలడు. రైతు ఆర్థికాభివృద్ధే దేశాభివృద్ధికి ఆరంభం...



# భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి

- పరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు చేపట్టాలి
- చట్టాన్ని అతిక్రమిస్తున్న జిల్లా అధికారులు.
- బిజెపి రాష్ట్ర నాయకుడు మున్నూరు రవీందర్



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న రోడ్డు వెడల్పు పనులలో నివాసం ఉంటున్న ఇండ్లు విలువైన ప్లాట్లు. కోల్పోతున్న బాధితులకు భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆ తర్వాతనే పనులు ప్రారంభించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు. గతంలో కూడా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు అస్తవ్యస్తంగా దౌర్జన్యంగా బెదిరిస్తూ ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా బాధితులకు పునరావసం కల్పించకుండా రోడ్డు వెడల్పు చేశారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలు ఉన్నప్పటికీ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయని ప్రభుత్వాలకు జిల్లా అధికార యంత్రాంగం కూడా వత్తాసు పలుకుతూ చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని అందువల్లనే పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వనపర్తి లో చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల మాదిరిగానే పెబ్బేరు మండల కేంద్రంలో కూడా రోడ్డు వెడల్పు పనులు చేపట్టడానికి జిల్లా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని పెబ్బేరు మండల కేంద్రంలో కూడా రోడ్డు వెడల్పు బాధితులకు ముందుగా పరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 200 ప్రకారం రోడ్డు వెడల్పులో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలని భూసేకరణ చట్టం 2013 ప్రకారం పరిహారం ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయని ఆయన అన్నారు. సరియైన పరిహారం చెల్లించకుండా పౌరుల నుండి భూమిని సేకరించే అధికారం ప్రభుత్వాలకు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆస్తి హక్కు ఇప్పటికీ రాజ్యాంగపరమైన హక్కుగా గుర్తించిందని పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వాలు భూసేకరణ చెల్లదంటూ రోడ్డు వెడల్పు కోసం సేకరించవలసిన భూమికి గాను పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని కూడా ఆయన అన్నారు. భూ సేకరణ చట్టం ఎల్ ఏ ఆర్ ఆర్ 2013 ప్రకారం భారతదేశంలో ఈ చట్టం అమలయిందని భూ యజమానుల హక్కులను రక్షించడం వారి ఆస్తి భూమి వంటి విలువైన ఆస్తులకు న్యాయమైన పరిహారం పొందేలా చూడాలనే లక్ష్యంతో ఈ చట్టం రూపొందించారని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం భూసేకరణ ప్రక్రియ నియంత్రించడానికి భారత పార్లమెంటు భూ సేకరణ చట్టాన్ని రూపొందించింది అని కూడా ఆయన అన్నారు. భూముల కొరకుతున్న యజమానులకు ఇల్లు స్థలాలు ఇండ్లు ఇతర ఆస్తులు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారంతో పాటు ఇతర ప్రాంతాలలో పురాణవాసం కల్పించాలని ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ రోడ్డు వెడల్పు పనులలో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఎలాంటి పునరావాసం కల్పించకుండా మొక్కుబడిగా గత ప్రభుత్వం నష్టపోయిన బాధితులను నరకం చూపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు భరోసా ఇవ్వవలసిన ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించి బెదిరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా వనపర్తి జిల్లాలో ప్రస్తుతం పెబ్బేరు మండల కేంద్రంలో చేపట్టడానికి చేస్తున్న రోడ్డు వెడల్పు కంటే ముందే పరిహారం చెల్లించాలని గతంలో వనపర్తిలో నష్టపోయిన రోడ్డు వెడల్పు బాధితులను అన్ని రకాల ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చట్టాలను అమలు చేయాలని ఆయన సూచించారు

# ప్రైవేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడీ పై చర్యలు తీసుకోవాలి

- టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్
- టిఎస్ఎస్ఓ రంగారెడ్డి జిల్లా ఆరంఘర్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆరంగర్ కార్యాలయం సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, బట్టలు, పెన్నులను విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తారు. వాటిపై చర్యలు తీసుకునే విధంగా దానిపైన వెంటనే టాక్స్ ఫోర్స్ వేసి ప్రవేట్ స్కూల్ లను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని . పేద మధ్య తరగతి ప్రజలను మభ్యపెట్టి లక్షల రూపాయలు ఫీజులను దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో , తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్. టీఎస్ఎస్ఓ రాష్ట్ర కోదిఆర్డినేటర్ కర్రే సుదర్శన్, టీఎస్ఎస్ఓ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్, టీఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు. సుధాకర్ సంపత్,, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.




# కుటుంబ కలహాలతో తండ్రిని చంపిన కొడుకు



**నేటి సాక్షి-మేడిపెల్లి దుమాల అనీల్ మే 29 :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల కు సమీపంలోని ఓ ఇంట్లో తండ్రి కొడుకుల మధ్య కుటుంభ కలహాలతో గొడవ పెరిగి కొడుకు అంగడి వెంకటేష్ పార తో తండ్రి గంగారెడ్డి తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం వెంకటేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిగోపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు ధర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోరుట్లలో కత్తిపోట్ల కలకలం

## అప్పులు చేసిన కొడుకు తీర్చలేనన్న తండ్రి

**నేటి సాక్షి - కోరుట్ల :** నానాటికీ మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి.'తండ్రి-కొడుకులు' కత్తులతో దాడి చేసుకున్న సంఘటన కోరుట్ల పట్టణంలో గురువారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... కోరుట్ల పట్టణానికి చెందిన రాచకొండ దేవ భూమయ్యను తన కొడుకు నవీన్ చేసిన అప్పులు తీర్చాలని.. ఆస్థి పంపకాలు చేయాలంటూ గొడవకు దిగినట్లు తెలిసింది. అప్పులు చేసుకో..తిప్పలే పడుతవో నాకేమ-వసరం.. నేనెందుకు కడతాని తండ్రి దేవభూమయ్య మాట్లాడ్డంతో..ఒక్కసారిగా కోపోద్రిక్తుడైన కొడుకు నవీన్ ఇంట్లో కూరగాయలు కోసే కత్తితో తండ్రి దేవ భూమయ్యపై దాడికి చేశారు. వెంటనే తండ్రి కూడా కొడుకుపై ఎదురుదాడికి దిగడంతో నవీన్ కు వీపు భాగం, మెడపై తీవ్ర గాయాలవ్వగా... దేవ భూమయ్య చేతి బోటనవేలుకు గాయలయాలయ్యాయి. ఘర్షణ మరింత పెరిగి చంపుకుంటారేమోని గ్రహించిన స్థానికులు వారిద్దరినీ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారిస్తున్నారు. ఈ ఘటన పట్టణంలో చర్చానీయాంశమైంది.

# మండల, పంచాయతీ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిభాస్కర్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎన్నికైన సి గొల్లపల్లి పంచాయతీ అద్యక్చుడుగా పూడి బాలసుబ్రహ్మణ్యం రెడ్డికి తిరుపతి రూరల్ మండలం వైఎస్సీపీ ప్రధానకార్యదర్శిగా విడుదల గోపాల్ రెడ్డికి తిరుపతి రూరల్ మండలం ఐటీ వింగ్ అధ్యక్షుడు గా కోనయ్యగారి మహేష్ రెడ్డిలు ఎన్నికైన సందర్భంగా సి గొల్లపల్లిలో సర్పంచ్ విడుదల రవి రెడ్డి,వైస్ ఎంపిపి విడుదల మాధవ రెడ్డి లు భారీ కేక్ కట్ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మళ్ళీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని, ప్రియతమ నాయకులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు

# మామిడిపల్లి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం మామిడిపల్లి గ్రామస్తులకుకి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ సతీష్ గౌడ్,, కళ్లెం నరేష్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ లాల్ విజయ్ గౌడ్, వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంఖల భాస్కర్ బేబీ పవన్ కుమార్, ఎల్ రితికా, ఇన్సంపల్లి రాజు మమత .

# జై హిందు యాత్ర ర్యాలీలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే



**నేటి సాక్షి,నారాయణపేట, మే 29 :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాచుపల్లి లో ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జైహింద్ యాత్ర ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రులు,సహచర ఎమ్మెల్యేలతో పాటు ర్యాలీలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ జై హిందు యాత్ర కార్యక్రమం బాచుపల్లి వీఎన్ఆర్ కళాశాలనుండి కేజీఆర్ కన్వెన్షన్ వరకు సాగిన జైహింద్ ర్యాలీ యాత్రకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు. ,అబిమానులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జూరాల కెనాల్ ఇన్‌ఫ్లో పెరిగినందున లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎగువ ప్రాంతాలలో అధికంగా కురుస్తున్న వర్షాల కారణంగా ధరూర్ మండలంలోని పరీవాహక ప్రాంతాలలో ఎగువ ఆనకట్టల నుండి నేటి విడుదల పెరిగినందున, PJ P ఆనకట్టలోకి ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నదని, ఈ సాయంత్రం నాటికి స్పిల్‌వే గేట్లు తెరవబడతాయని, ప్రస్తుతం ఉన్న 40,000 క్యూసెక్కుల నుండి రేపటి వరకు దాదాపు 1,00,000 క్యూసెక్కుల నేటి ప్రవాహం పెరగవచ్చుని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భద్రత కోసం తగినా జాగ్రత్త చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నదిలో నీటి మట్టాలు పెరిగే అవకాశం గురించి నివాసితులను, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాలలోని వారిని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. తదుపరి నోటీసు వచ్చే వరకు నదీగర్భంలోకి లేదా ఆనకట్ట దిగువన ఉన్న ఏవైనా వరదలకు గురయ్యే మండలాల్లోకి ప్రవేశించవద్దని లేదా వాటిలోకి వెళ్లవద్దని ప్రజలకు తెలుపారు.

## మీ నమ్మకాన్ని వమ్ము చేయను

### పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తా



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**మీ నమ్మకాన్ని వమ్ము చేయను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుదిపట్ల పంచాయతీ అధ్యక్షులుగా నియమించిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త యువనాయకులు చెవిరెడ్డి రెడ్డి మోహిత్ రెడ్డికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదేవిధంగా పంచాయతీ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులను అందరిని కలుపుకొని పార్టీని గ్రామ స్థాయిలో కృషి చేస్తానని తెలియచేస్తున్నానని ఏకగ్రీవంగా ఎన్నికైన పుదిపట్ల పంచాయతీ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్ అన్నారు ఎన్నికైన సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు

## దళిత యువకుడుని దాడి చేయడన్ని ఖండించిన..



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం, మల్దకల్ గ్రామం దళిత సామాజిక వర్గానికి చెందిన అనిల్ కుమార్ ను ఈరోజు ఉదయం తన పొలానికి వెళ్లిన సమయంలో నీలిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు బీసీ కురుబ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే పలకరించి గొడవ పెట్టుకొని విచక్షణ రహితంగా క్రింద వేసి కాళ్ళతో, కట్టేతో దాడి చేయడాన్ని తీవ్రంగా మాచర్ల ప్రకాష్ ఖండించారు , దళితుల మీద జిల్లాలో రోజు రోజుకు దాడులు జరుగుతు పెరిగిపోతున్నాయని ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు, మల్దకల్ పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశారన్నారు ఇలాంటి సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని మాచర్ల ప్రకాష్ అన్నారు కార్యక్రమంలో బాధితులు అనిల్ కుమార్, వారి కుటుంబ సభ్యులు

## శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** శాస్త్రీయ పద్ధతిలో కుల గణన సమాచారాన్ని సేకరించాలని, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారు. పట్టణంలోని బీసి భవన్ లో గురువారం బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ప్రభుత్వ అంచనా ప్రకారం 3వేల కులాలు, 2500 ఉప కులాలు ఉన్నాయని, భారతదేశంలో మనం చూస్తున్న కుల వ్యవస్థను జాతి అని అంటారని, భారతీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందించాలన్నా, సమాజంలో సామాజిక ఆర్థిక వెనుకబాటు తనాన్ని నిర్మూలించి అసమానతలు తగ్గించాలన్నా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా, వనరుల సమాన పంపిణీకి కోసం, పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీసీ నేతలు చేగొండి మురళి యాదవ్, జ్వాలా వెంకటేశ్వర్లు, చిలక రాజు, శ్రీను, యల్లబోయిన సింహాద్రి, ఉల్లెందుల దుర్గయ్య తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా వుండాలి

**కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్**



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, IPS పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్. ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... సూదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్ఫూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని సూచించారు.తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్ల తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహ పూర్వకంగా వుండాలని భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ధాన్యం కనుగోల్లో పూర్తిగా వైపల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ.
- బిజెపి నాయకులు ఆర్. లోక్ నాథ్ రెడ్డి, మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి.



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వరిధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం పై శ్రీరంగాపురం మండల బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో వరి కోతలు మొదలై రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వం ప్రచారానికి మాత్రమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ రైతులకు ధాన్యం ఆరబెట్టేందుకు టార్పాలిన్ కవర్లు గన్ని బ్యాగులు రవాణాకు తగినన్ని లారీలను పూర్తిస్థాయి-ంలో అందుబాటులో ఉంచడం లేదని మరియు తేమ శాతాన్ని సాకుతో కొనుగోళ్లు మందగించడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తి రైతులు గుండెలు బాదుకున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని వెంటనే ధాన్యాన్ని కాంట చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో హమాలీల చార్జీల పేరిట రైతులతో డబ్బులు వసూలు చేస్తున్న సంబంధిత అధికారులు తర్వాత ప్రభుత్వము డబ్బులు విడుదల చేస్తే రైతుల ఖాతాలలో వేయడం లేదని,కాంట సమయంలో 41కిలో 200 గ్రాముల్లో 40 కిలోలు ధాన్యం 600 గ్రాములు గన్నీ బ్యాగు పోతే మిగతా 600 గ్రాములు ఎవరు తింటున్నారో తేల్చాలని, రైతుకు ట్రక్ షీట్ ఇచ్చిన తర్వాత మిల్లర్లు తాలు పేరిట లారీకి 20-25 క్వింటాళ్ల తరుగు చూపిస్తున్నారని తాలు పేరిట పొట్ట కొట్ట వద్దని నాలుగు నెలలపాటు కుటుంబం మొత్తం కష్టపడి అమ్మకానికి తెచ్చిన రైతులను చివరికి మిల్లుకు చేరేవరకు అరిగోస పెడుతూ ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి రైతులకు సంబంధించిన రైతు మరియు కౌలు రైతులకు రైతుబంధు ఏకకాలంలో రు-ణమాఫీ వడ్లకు బోనస్ ఏది కూడా పూర్తిగా అమలు చేయకుండా రైతాంగాన్ని నిలువునా మోసం చేశారని జిల్లాకు సంబంధించిన కొనుగోలు సమస్యలపై ఈరోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగిందని నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి అపారమైన వర్షాలు పడే సూచనలు ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కాంటా చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి కలెక్టరేట్లను ముట్టడిస్తుందని హెచ్చరించారు. ధర్నా నుండి నేరుగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రానికి వెళ్లి తనిఖీ చేయగా 20 రోజుల క్రితం తెచ్చిన ధాన్యాన్ని కూడా తేమ పేరిట కాంటా చేయట్లేదని రైతుల ద్వారా తెలుసుకొని జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ గౌ. వెంకటేశ్వర్లు గారితో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ఫోన్ మాట్లాడగా జిల్లా అడిషనల్ కలెక్టర్ గారు స్వయంగా శ్రీరంగాపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రెండు మూడు రోజులలో ధాన్యాన్ని పూర్తిగా కాంట చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు అసెంబ్లీ మాజీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి సీనియర్ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు...

# ఏవోబీలో కీలక నేత కుంజం హిడ్మా అరెస్ట్

- అరెస్ట్ అయ్యింది.. జూనియర్ హిడ్మా.!!
- ఈ హిడ్మా తలపై రూ.14 లక్షల రివార్డ్
- మధ్యప్రదేశ్.. ఛత్తీస్గఢ్.. మహారాష్ట్ర లకు మోస్ట్ వాంటెడ్
- ఒడిశా పోలీసులకు పట్టుబడ్డ మావోయిస్టు




**నేటి సాక్షి - తెలంగాణ బ్యూరో చీఫ్ రాధారపు నర్సయ్య :** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ.మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్టయ్యారు.మూడు రాష్ట్రాలకు మోస్ట్ వాంటెడ్ నక్సలైట్ గా గుర్తింపు పొందిన కుంజుం హిడ్మాను ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లా లో బైపరిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని దట్టమైన పెటగూడ అటవీ ప్రాంతంలో పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు.ఈయన పై రూ. 14 లక్షల రివార్డ్ కూడా భద్రతా



బలగాలు ప్రకటించాయి.మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర మూడు రాష్ట్రాలకు మోస్ట్ వాంటెడ్ గా ప్రకటింపబడ్డారు.
ఎద్ద ఎత్తున.. పేలుడు పదార్థాల పట్టివేత ఈ ఆపరేషన్ సమయంలో పోలీసులు హిడ్మా నుండి ఏకే 47తో సహా పెద్ద మొత్తంలో మావోయిస్టు పార్టీకి సంబంధించిన సామాగ్రిని ఇతర కీలకమైన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.భద్రతా దళాలు 47 తుపాకులు,35 లైవ్ రౌండ్లు,ఒక మ్యాగజైన్,27 డిటోనేటర్ లు,90 వైర్-ఫ్రీ డిటోనేటర్ లు,2 కిలోల గన్ పౌడర్, 2 స్టీల్ టిఫిన్ బాక్స్ లు, 2 రేడియోలు,2 ఇయర్ ఫోన్స్,ఒక వాకీ టాకీ,2 కత్తులు,4 టార్చ్ లైట్ లు, మావోయిస్టు సాహిత్యం, మందులు,దుస్తులను స్వాధీనం చేసుకున్నారు.

**కరుడుగట్టిన కమాండర్**

ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేసిన హిడ్మా ఈ ప్రాంతంలో జరిగిన ఏడు ప్రధాన హింసాత్మక సంఘటనలతో సంబంధం కలిగి ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.ఒడిశాలో మావోయిస్టు ప్రభావాన్ని తగ్గించడంలో హిడ్మాను పట్టుకోవడం గణనీయమైన విజయంగా పోలీసులు భావిస్తున్నారు.అతను బహుళ దాడులకు బాధ్యత వహించాడని నివేదికల ద్వారా తెలుస్తోంది.కోరాపుట్ లో నాలుగు,మల్కాన్ గిరి జిల్లాలో మూడు ఘటనలకు సంబంధం ఉందంటున్నారు.మిగిలిన తిరుగుబాటు నెట్వర్క్ లను విచ్ఛిన్నం చేయడానికి మరిన్ని దర్యాప్తులు జరిగే అవకాశం ఉందంటున్నారు.

**కొనసాగుతున్న.. 'ఆపరేషన్ కగార్'**

ఇక మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషర్ కగార్ కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఎన్‌కౌంటర్ తర్వాత ఆపరేషన్ కగార్ మరింత దూకుడుగా కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఏవోబీ ప్రాంతంవైపు కూడా పెద్ద ఎత్తున దృష్టిసారించారు భద్రతా బలగాలు.ఇక ఏవోబీకి సంబంధించి ఆపరేషన్ కగార్‌లో పెద్ద ఎత్తన కీలక నేతలంతా నేలరాలుతున్నారు. గత సంవత్సర కాలంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. అనేక మార్లు భద్రతా బలగాలతో మావోయిస్టుల ఎదురు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో చాలా మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు కీలక నేతలు కూడా ఎన్‌కౌంటర్‌లో మరణించారు. చాలా కాలంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న నేపథ్యంలో మావోయిస్టుల వద్ద ఉన్న ఆయుధాలు కూడా పూర్తి స్థాయిలో అడుగంటిన పరిస్థితి. పేలుడు పదార్థాలు, జిలిటెన్ స్టిక్స్, బాంబులకు సంబంధించిన ఎక్స్‌పోసివ్ మెటీరియల్ మొత్తం మావోయిస్టుల వద్ద అడుగంటినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒడిశా నుంచి పెద్ద సంఖ్యలో పేలుడు పదార్థాలను ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోకి రవాణా చేస్తున్న సమయంలోనే మావోయిస్టు కీలక నేత హిడ్మాను ఒడిశా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ ఉదంతం మావోయిస్టు పార్టీ లో కలకలం రేపింది.

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవితకాల జైలు శిక్ష

- 14000/- జరిమాన విధింపు
- జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు
- ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్





**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** గోపాల్పేట్ మండలం తాడిపర్తి గ్రామం చెందిన అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామిని అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంటయ్య, మల్లమ్మ కలిసి రోకలి బండతో కొట్టి హత్య చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తులకు ఆకునమోని మల్లమ్మ, చింతల వెంకటయ్యలకు జీవిత ఖైదు పాటు 14 వేల రూపాయలు జరిమానా విధించిన వనపర్తి జిల్లా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్, సునీత ఈ రోజు తేది:29-05-2025 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.కేసు యొక్క వివరాలు:గోపాల్పేట్ మండలం తాడిపర్తి గ్రామం అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామిని అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంటయ్య, మల్లమ్మ కలిసి హత్య చేశారు.మల్లమ్మ కొడుకు అయినా నరేందర్ తల్లి మల్లమ్మ మరియు వెంకటయ్య మీద 2021 సంవత్సరంలో మర్డర్ కేసు నమోదు చేయడం జరిగింది. మల్లమ్మ తన భర్తను మరియు అక్రమ సంబంధం పెట్టుకున్న వెంకటయ్యతో కలిసి రోకలిబండతో తలమీద మరియు శరీర భాగాల మీద కొట్టి చంపారని. ఆమె కొడుకు అయిన సాయికుమార్ తలపైన రోకలిబండతో కొట్టగా రక్త గాయాలు అయ్యాయి కొడుకు నరేందర్ యొక్క పిర్యాదు మేరకు అప్పటి గోపాల్ పేట్ ఎస్సై,రామన్ గౌడ్ కేసు నమోదు చేయగా అప్పటి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు.దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్, ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ,కృష్ణయ్య , ఎస్సై, నరేష్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి, హెడ్ కానిస్టేబుల్ కె, సత్యం, కోర్టు కానిస్టేబుల్, రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున ఈ రోజు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**నేటి, సాక్షి, మెట్ పల్లి రూరల్ :** మెట్ పల్లి మండల పరిధిలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యంఎల్ హెచ్పి డాక్టర్లు, సూపర్వైజర్లు మరియు ఏఎన్ఎంల తో సమీక్ష నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని , గర్భిణి స్త్రీలకి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయాలని, సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలపై గ్రామాలలో అవగాహన కలిగించాలని సిబ్బందికి సూచించారు. ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. మందుల స్టోర్ రూమ్ పరిశీలించి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ ను పరిశీలించి టి హబ్కు పంపిస్తున్న శాంపిల్, క్షయ వ్యాధి సంబంధిత కేసుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సిబ్బందిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సిబ్బందికి సూచించారు. అలాగే ఫీవర్ సర్వే మరియు సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు దోమల నివారణ మరియు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు కార్డెన్ సెర్చ్

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** అసాంఘిక శక్తులను గుర్తించి, అడ్డుకునేందుకే కార్డెన్ సెర్చ్ లు నిర్వహిస్తున్నట్లు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. పట్టణంలోని 9వ వార్డు ప్రకాష్ నగర్ లో గురువారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో 280 మంది పోలీసు



సిబ్బంది బృందాలుగా ఏర్పడి, ప్రకాష్ నగర్ లో జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా వార్డులోని అన్ని కూడలిలో అష్టదిగ్బంధనం చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. కాలనీవాసులు, అద్దెకు ఉంటున్న వ్యక్తుల వివరాలు, ఆధార్ కార్డులను పరిశీలించారు. వాహనాల పత్రాలను క్షుణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 100 బైకులు, 18ఆటోలు, మూడు కార్లు,ఒక టాక్టర్, 220 మద్యం బాటీళ్ల గల లక్ష రూపాయల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు చెప్పారు. యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను, పాత నేరస్తులను గుర్తించామని తెలిపారు. కొంతమందిని గాంజా టెస్ట్ నిర్వహించగా 8 మంది సేవించినట్టు టెస్టులో రిపోర్ట్స్ రావడం జరిగిందని, వీరు ఎక్కడి నుంచి కొనుగోలు చేసి సేవించారనే దానిపైన విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. వీధులలో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉన్నదని, నెంబర్ ప్లేట్లను టింపరింగ్ చేసిన, నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజుతో పాటు వన్ టౌన్, టూటౌన్, రూరల్, ట్రాఫిక్, షీ టీం, సిఐలు, ఎస్ఐలు, ఏ ఎస్సైలు, పోలీస్ సిబ్బందిలు, పోలీస్ డివిజన్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# డైట్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సర కాలం నుండి పెండింగ్ లో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ హాస్టల్ ల డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అన్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య సంఘాల నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల డైట్ బిల్లులను విడుదల చేసి గిరిజన వసతి గృహాల డైట్ బిల్లులను విడుదల చేయకపోవడం వలన, వసతి గృహ సంక్షేమ అధికారులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులు వారి కుటుంబ సభ్యుల బంగారం తాకట్టు పెట్టి, వారి సొంత ఇల్లులు బ్యాంకులలో తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి మరి విద్యార్థులకు అన్నం పెట్టానా, అలాంటి అధికారులకు మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన, బ్యాంకర్లు వారి ఆస్తులను వేలం వేయడం వలన వారికి చావు తప్ప మరొక మార్గం లేదన్నారు. ఇట్టి విషయంపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో, గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులు ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కి కలిసి విన్నవించినా ఫలితం లేకపోవడం బాధా కరమన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, గిరిజన వసతి గృహ సంక్షేమ అధికారుల పెండింగ్ లో ఉన్న డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి సురేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇస్లావత్ సైదా నాయక్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, ఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ పారుక్, తెలంగాణ ఉద్యమకారుడు నీలకంఠ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర మహోత్సవం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో కోరిన కోరికలు తీర్చే తల్లి "శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి" దేవస్థానం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేద పండితులు, బ్రహ్మశ్రీ వారణాసి ఉదయ భాస్కర్ శర్మ చే అంగరంగ వైభవంగా అమ్మవారి 15వ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహింస్తున్నట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి కోలాటం పోటీలు నిర్వహించినున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 35,116/-,2వ బహుమతి 25,116/-, 3వ బహుమతి 20,116/-, 4వ బహుమతి 17,116/-,5వ బహుమతి 15,116/-,6 వ బహుమతి 13,116/-,7 వ బహుమతి 10,116/-,8 వ బహుమతి 8,116/-, 9వ బహుమతి6,116/- ఆసక్తిగల మహిళ కోలాట క్రీడాకారులు, నెంబర్లు :ఎం9666738900, 9912461744 లకు సంప్రదించవలెను. అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. శుక్రవారం ఉదయం 8 గంటలకు జాతర ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, జాతరను విజయవంతం చేయవలసిందిగా దేవాలయ కమిటీ అధ్యక్షులు జి.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అవిరేండ్ల వేణు కోరారు.

# తీవ్ర వేగంతో వచ్చి ఢీకొన్న కారు

**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని తోటపల్లి స్టేజి వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదం ఒక కుటుంబాన్ని కలచివేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తోటపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ ఎల్లయ్య, వయసు 50, ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు.రోజువారీగా తోటపల్లి నుంచి గుండ్లపల్లి వరకు తన ఆటో ద్వారా ప్రయాణికులను రవాణా చేస్తుంటారు. బుధవారం రాత్రి 9:45 ప్రాంతంలో తోటపల్లి తిరిగి వస్తుండగా, తోటపల్లి స్టేజీ వద్ద యూ టర్న్ తీసుకుంటున్న సమయంలో, సిద్దిపేట నుండి కరీంనగర్ వైపు అధిక వేగంతో వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు ఆటోను గుద్దింది. ఈ ప్రమాదంలో ఎల్లయ్య రోడ్డుపై పడి, తలకు, ఛాతికి, కుడి చేయి మరియు కుడికాలుకు తీవ్ర గాయాలయ్యాయి.దీంతో ఆయనను వెంటనే కారులో కరీంనగర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడి కొడుకు అన్వేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు.

# మాజీ సర్పంచ్ బిట్టు వెంకయ్యకి ఘన నివాళులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** దివంగత మాజీ సర్పంచ్ బిట్టు వెంకయ్య 34 వర్ధంతి పురస్కరించుకొని, గురువారం బెజ్జికల్ గ్రామంలో బిట్టు వెంకయ్య స్థూపానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పూల మాలలు వేసి, ఘన నివాళులుర్పించారు. ఈ సందర్భంగా బెజ్జికల్ గ్రామానికి సర్పంచిగా చేసిన సేవలను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముది మల్ల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, నిడమనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆలంపల్లి జానయ్య, డ్రిప్ వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, గుండెబొాయిన వేణు, వీరయ్య, ఇండ్ల ఎల్లయ్య, ఇంజం సైదిరెడ్డి, వంగాల వీరయ్య, కందుకూరి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శికి సంతాపం



**నేటి సాక్షి,వేమనపల్లి :** జన్నారం మండలం ఇందనపల్లిలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న ఎర్రజుల చంద్రమౌళి బుధవారం రోజున ఆకస్మికంగా గుండె పోటుతో మరణించడంతో గురువారం వేమనపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తోటి పంచాయతీ సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సమస్త పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కృష్ణ నది తీరా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** నది వరదల దృష్ట్యా పోలీస్ యంత్రాంగాన్నికి పలు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ జూరాల ప్రాజెక్టునుండీ 10 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేసినందున కృష్ణ నది తీరా గ్రామాలు అయిన బిరెల్లి, తెలుగొనిపల్లి , ముక్కల పల్లి, ల, బస్సాపురం, బీచుపల్లి తో పాటు ఇతర నది తీరా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు.ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతున్నదనీ, ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వస్తుండడంతో జూరాల ప్రాజెక్టులో 10 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు శ్రీశైలం ప్రాజెక్టుకు వదలడం జరుగుతుందని కావున నది తీరా గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపలు పట్టే వారు, పశువులు , గొర్రెల కాపరులు నదిలోకి వెళ్లవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.జూరాల ప్రాజెక్టు నుండి ఎక్కువ మొత్తంలో నీరు విడుదలవుతున్న దృష్ట్యా సంబంధిత పోలీస్ అధికారులను తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండటం తో పాటు గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలకు తెలియజేయాలని ఆదేశించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..

17 శుక్రవారం 30 మే 2025


## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**నేటి సాక్షి - జగిత్యాల :**జగిత్యాల జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మల్యాల.మండలంలో సాంక్షన్ అయినవి 288 ఇందులో మంజూరి పత్రాలు పంపిణీ చేసినవి 288 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ హౌసింగ్ ప్రత్యేక అధికారి మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ హౌసింగ్ పి డి ప్రసాద్ ఎమ్మార్వో ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా

### నెలవారీ క్రైమ్ మీటింగ్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**నేటి సాక్షి - జగిత్యాల క్రైం( సల్ల మహేష్ ) :**జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అధ్యక్షతన నేరాల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో డీఎస్పీలు, సి.ఐ లు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ప్రధానంగా ఎస్సీ ఎస్టీ కేస్ లపై పురోగతి, జిల్లా వ్యాప్తంగా నమోదైన తాజా నేరాల విశ్లేషణ, నేర నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సీసీటీవీ వ్యవస్థల ప్రాముఖ్యత మరియు వాటి నిర్వహణ,రాత్రి గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, మహిళల భద్రతపై,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ మరియు అసాంఘిక కార్యకలాపాల పై తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. గుర్తుతెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు.

**బక్రీద్ సందర్భంగా..**

రాబోవు బక్రీద్ సందర్భంగా జిల్లా లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు గోవుల అక్రమ రవాణా, గోవధను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సంతలో కొనుగోలు చేసిన పశువులకు, సంబంధిత పశు వైద్యాధికారిచే ఆరోగ్య మరియు రవాణాకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. గోవుల రవాణా జరిగే ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే సాకుతో బృందాలుగా ఏర్పడి అల్లర్లకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదుచేయాలని అదికారులను ఆదేశించారు.గతంలో నకిలీ విత్తనాల ను అమ్ముతూ పట్టుబడ్డ వారి వివరాలను సేకరించాలని సూచించారు. ముఖ్యంగా గోదావరి నది పరివాహక రైతులకు నకిలీ పత్తి విత్తనాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు/వ్యవసాయ అధికారుల కు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గారు తెలిపినారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు తిరుపతి నాయక్ ,శ్రీనివాస్ గార్లతో ప్రత్యేక అవగాహన కార్యక్రమని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టడానికి మరియు వాటిని గుర్తించడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు.

**ప్రోత్సాహక బహుమతులు**

పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడం లో, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పిలు వెంకట రమణ, రఘు చంధర్, రాముల, రంగారెడ్డి మరియు DCRB,SB,IT CORE ,CCS%, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్ ,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,అనిల్ కుమార్, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు,డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో శివ సాయి టిఫిన్ సెంటర్ సీజ్

### ఫుడ్ పాయిజన్‌అయిన టిఫిన్లు

### పలువురికి అస్వస్థత

### ఆహార శాంపిల్స్ సేకరణ.. హెూటల్ సీజ్




**నేటి సాక్షి, జగిత్యాల:** జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తాలో ఉన్న శివసాయి టిఫిన్ సెంటర్‌ను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనూష గురువారం సీజ్ చేశారు. మంగళవారం సాయంత్రం అక్కడ టిఫిన్ చేసిన తరువాత కొంతమంది అస్వస్థతకు గురికావడం, ఆహారం కారణంగానే ఫుడ్ పాయిజన్ అయిందని తేలడంతో బాధితులు అధికారులను ఆశ్రయించారు. తదనంతరం టిఫిన్ సెంటర్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తనిఖీ చేయగా, అక్కడ పాడైన, కుళ్లి న ఆహార పదార్థాలు లభించాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హెూటల్‌ను తాత్కాలికంగా మూసివేశారు. శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.

### జరంత.. సూస్కుంట తినుండ్రి

బయట తినే సమయంలో ఆహారం నాణ్యతపై జాగ్రత్త వహించాలి. అనుమానం ఉన్న చోట తినడం నివారించండి. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదిం చండి. ఈ విధంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## 325 క్వింటాళ్ల మక్కల చోరీ

# నిందితుల అరెస్ట్

### నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాలతో కేసును ఛేదించిన పోలీసులు

**నేటి సాక్షి, నర్సాపూర్(జీ):** 325 క్వింటాళ్ల మక్కల (మొక్కజొన్న)తో కూడిన లోడును గత నెల 23న దొంగతనం చేసి, విక్రయించిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించిన ఘటన నర్సాపూర్(జీ) పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. కల్లూరు గ్రామానికి చెందిన బొద్దుల శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన 325 క్వింటాళ్ల మక్కలను గత నెల ఏప్రిల్ 23వ తేదీన ఒక వ్యక్తి లారీలో లోడ్ చేసి తీసుకెళ్తానంటూ, మోసగించి, మక్కలను చోరీచేశాడు. చోరీ జరిగిన విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాధితుడు ఈనెల 13వ తేదీన నర్సాపూర్ (జీ) ఠాణాలో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన నర్సాపూర్ పోలీసులు.. ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాలతో ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా రాజీవ్ నగర్ తాండకు చెందిన బాదావత్ సంతోష్, కంటేశ్వర్‌కు చెందిన అబ్దుల్ రజాక్ అనే ఇద్దరు నిందితులైన లారీ డ్రైవర్లు 325 క్వింటాళ్ల మక్కల లోడును కామారెడ్డి సమీపంలో ఉన్న స్నేహా చికెన్ ఫార్మ్ గోదాంకు పీవీ ఏజెన్సీ ద్వారా విక్రయించి, రూ.7,48,000 సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక పరిజ్ఞానంతో గురువారం బైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించి, అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. విచారణలో తామే 325 క్వింటాళ్ల మక్కలను దొంగతనం చేసి, విక్రయించినట్లు నిందితులు అంగీకరించారు. కేసును చాకచక్యంగా పరిశోధించిన నిర్మల్ రూరల్ సీఐ మున్నూరు కృష్ణ, ఎస్సై సాయి కిరణ్ ను ఎస్పీ అభినందించారు.




# నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కఠిన చర్యలు

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**మంత్రి కొండా సురేఖతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూ..భారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి. నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తుగానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 85% ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిర్ణీత గడువుని నిర్ణయించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు.ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాలన్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. మొదటి దశలో అత్యంత నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటు చేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ కు విత్తనాలు ఎరువులు తరలకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ క్రియాశీలకంగా పనిచేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాదాపుగా 40% ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా జిల్లాకు ధాన్యం వచ్చిందన్నారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 933 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో నడికూడ మండలం ఎంపికైందని, ఆ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. 11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజక వర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. తొమ్మిది రైస్ మిల్లులలో అవకతవకలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అవకతవకలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు చేపట్టాలన్నారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ట్రక్ షీట్ సమస్య తన నియోజక వర్గంలోను ఉందని, రసీదులు ఇవ్వక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. సాదా బైనామా అంశం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఎంతోమంది సాదా బైనామా ద్వారా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.